www.suryaa.com
# సూర్య
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం 20, ఏప్రిల్ 2025 | 8 పేజీలు

## సన్న బియ్యం పథకం అమలు ప్రభుత్వానికి సాహసమే

- పేదల ఆకలిని గుర్తించి పథకం అమలుకు పూనుకోవడం అభినందనీయం
- అన్ని నిత్యావసరాలు రేషన్ షాపుల ద్వారా అందించాలి
- రేషన్ షాపుల నిర్వహానను అధికారులు నిత్యం పర్యవేక్షించాలి
- పేదింట్లో సన్నబియ్యంతో సహపంక్తి భోజనం చేసిన కూనంనేని సాంబశివరావు



2లో




# సన్న బియ్యం పథకం పేదల పాలిటి వరం

**ఖమ్మం, సూర్య బ్యూరో ఏప్రిల్ -19 :** దేశంలో పేదలకు సన్న బియ్యం అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం కార్యక్రమంలో భాగంగా శనివారం రఘునాథపాలెం మండలం బూడిదంపాడు గ్రామంలో లబ్ధిదారుడు గుడిబండ్ల రాజారావు ఇంటిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పోలీసు కమీషనర్ సునీల్ దత్, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కూలీ చేసుకునే కుటుంబం నేడు సంతోషంతో సన్న బియ్యం భోజనం చేస్తున్నారని అన్నారు.

2లో

- సన్న బియ్యం అన్నం ఎంతో టేస్టీ
- పేదలకు సన్న బియ్యం అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ.. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- 500 రూపాయల బోనస్ తో పెరిగిన సన్న బియ్యం సాగు
- సన్న బియ్యం పంపిణీతో రేషన్ బియ్యం రీసైక్లింగ్ కు అడ్డుకట్ట
- రఘునాథపాలెం మండలంలో సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన చేసిన మంత్రి తుమ్మల



# నయీమ్ ఖురేషికి గౌరవ డాక్టరేట్ పురస్కారం

**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వైభవంగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ నాయకుడు నయీమ్ ఖురేషి గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని శనివారం అందుకున్నారు. ఈ పురస్కారాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు స్వయంగా అందజేశారు. ఈ గౌరవాన్ని ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ యూనివర్సిటీ వర్తించగా, నయీమ్ ఖురేషి గత 15 ఏళ్లుగా కుల మతాలకు అతీతంగా చేస్తున్న అనేక సామాజిక సేవలకు గుర్తింపుగా ఈ గౌరవ డాక్టరేట్‌ను ప్రకటించింది. పరిశ్రమల రంగంలో సత్తా చాటుతో తన తండ్రి స్వర్గీయ రహీం ఖురేషి అడుగుజాడల్లో నడుస్తూ సేవా కార్యక్రమాల్లో నిమగ్నమైన నయీమ్ ఖురేషి అనేక పేద ప్రజలకు అండగా నిలిచారు. 2వ పేజీలో...



# తిరుమలాయపాలెం విద్యుత్ శాఖ నిర్లక్ష్యం

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :** తీవ్ర నిర్లక్ష్యంలో విద్యుత్ శాఖ అధికారులు.. తిరుమలాయపాలెం విద్యుత్ శాఖలోని అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యం కొనసాగుతుంది. మండల కేంద్రానికి మంత్రులు లేదా కలెక్టర్ పర్యటనలు ఉన్నప్పుడు విద్యుత్ అంతరాయం ఏర్పడితే స్పందించని విద్యుత్ శాఖ ఏఈ. మండలంలో ఉన్న ఉన్నతాధికారులు అందరు కలిసి ఎన్నిసార్లు ఫోన్ చేసిన సమాధానం ఇవ్వని విద్యుత్ శాఖ ఏఈ. ఇతని పనితీరు అగమ్య గోచరంగా మారింది. చివరికి జిల్లా ఉన్నత అధికారికి ఫోన్ చేసి విషయం చెప్పి కరెంటు తెప్పించుకునే ప్రయత్నం చేయవలసి వచ్చింది

2లో




# ప్రజా వైద్యాన్ని పరిహాసం చేసిన పది హాస్పిటల్స్ సీజ్ ..

**ఖమ్మం, సూర్య బ్యూరో ఏప్రిల్ 19 :** తప్పుడు మార్గంలో... వైద్యం చేయకుండా చేసినట్టుగా దొంగ బిల్లులు సృష్టించి... నాటకాలు ఆడి. ఏకంగా సీఎం రిలీఫ్ ఫండ్ కాజేయాలని చూసిన కేటుగాళ్లపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొరఢా ఝుళిపించింది. అక్రమాలకు పాల్పడిన యాజమాన్యాలకు చెందిన హాస్పిటళ్లు మూసివేస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో... ఖమ్మం డిఎం అండ్ హెచ్ ఓ కళావతి బాయి ఈ మేరకు ఖమ్మంకు చెందిన పది హాస్పటలను సీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో అక్రమాలకు పాల్పడ్డారని అభియోగాలు ఎదుర్కొంటూ తాము పత్తి గింజలమని చెప్పుకుంటూ పబ్బం గడిపిన వారి బండారం తేటతెల్లమైంది.



2లో

- రాష్ట్ర వ్యాప్తంగా 28 హాస్పిటల్స్ శాశ్వతంగా మూసివేత
- అయా హాస్పిటల్స్ యాజామాన్యాలను అరెస్టు చేసేందుకు రంగం సిద్ధం..?
- మళ్లీ ఆసుపత్రులు స్థాపించకుండా ఉండేలా అక్రమార్కులపై నిఘా ఉంచాలని ప్రభుత్వానికి పలువురి సూచన

# ఆహో ఏమి రుచి

మొదటి పేజీ తరువాయి



గతంలో ప్రభుత్వాలు రేషన్ కార్డుల ద్వారా అందించే దొడ్డు బియ్యం బయట మార్కెట్ లో 10 రూపాయలకు అమ్ముకొని, కూలీ చేసిన డబ్బులతో సన్న బియ్యం కొనుక్కోవాల్సి వచ్చేదని తెలిపారని, ప్రస్తుతం ప్రతి సభ్యునికి ప్రభుత్వం అందించే సన్న బియ్యంతో సంతోషంగా భోజనం చేస్తున్నారని మంత్రి అన్నారు. సన్న బియ్యం పంపిణీ ద్వారా రైతులకు కూడా లాభం జరగాలని ప్రభుత్వం క్వింటాల్ సన్న ధాన్యంపై మద్దతు ధరతో పాటు, 500 రూపాయల బోనస్ చెల్లించి రైతుల నుంచి కొనుగోలు చేసిందని అన్నారు. గతంలో దిగుబడి అధికంగా వస్తుందని రైతులంతా దొడ్డు బియ్యం మాత్రమే సాగు చేసేవారని, నేడు ప్రభుత్వం అందిస్తున్న బోనస్ కారణంగా 20 శాతం ఉన్న సన్న వడ్ల సాగు ఇప్పుడు 80 శాతం వరకు పండిస్తున్నారని అన్నారు.

పేదలు కూడా ధనవంతులు లాగా సన్న బియ్యం తినాలనే లక్ష్యంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, సన్న బియ్యం పంపిణితో రీసైక్లింగ్ కు అడ్డుకట్ట వేశామని అన్నారు. సన్న బియ్యం పంపిణీ అర్హులకు మాత్రమే అందాలని ఎక్కడా పక్క దారి పట్టకుండా అధికారులు జాగ్రత్త వహించాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పథకాన్ని పేదలు సక్రమంగా వాడుకోవాలని మంత్రి కోరారు

# సన్న బియ్యం పథకం అమలు ప్రభుత్వానికి సాహసమే

**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** సన్న బియ్యం పథకం అమలు ప్రభుత్వానికి సాహసమేనీ, పేదల ఆకలిని గుర్తించి పథకం అమలుకు పూనుకోవడం అభినందనీయంనీ కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని బాపూజీ నగర్ లో సన్నబియ్యం లబ్దిదారుని ఇంట్లో అధికారులు, నాయకులతో కలిసి సహపంక్తి భోజనం ఎమ్మెల్యే కూనంనేని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆకలిని గుర్తించి పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవడం అభినందనీయంనీ అన్నారు. రేషన్ షాపుల నిర్వహనను అధికారులు నిత్యం పర్యవేక్షించాలినీ సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ వివేక్ మున్సిపల్ కమిషనర్ సుజాత సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య ఉప్పుశెట్టి రాహుల్, అన్నారపు వెంకటేశ్వర్లు, ముత్యాల కిరణ్ కుమార్, వైయస్ గిరి, బట్టు మురళి, విజయ్, రాంబాబు, హెచ్ మధు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వైద్యాన్ని పరిహాసం చేసిన ఖమ్మంలో పది హాస్పిటల్స్ సీజ్ ..

మొదటి పేజీ తరువాయి












తాజా సమాచారం ప్రకారం ఖమ్మం జిల్లాలో పది హాస్పిటల్స్ సిఎంఆర్ ఎఫ్ నిధులు కాజేసిన హాస్పిటల్స్ యాజమాన్యాలను అరెస్టు చేసేందుకు కూడా రంగం సిద్ధమైనట్టు విశ్వసనీయ సమాచారం.

### ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి అడ్డంగా బుక్కయిన పది హాస్పిటల్స్ వివరాలు...

చికిత్సలు చేయించుకోకుండానే నకిలీ బిల్లులు సృష్టించి ముఖ్యమంత్రి సహాయని నిధి నుండి నిధులను కాజేసిన వ్యవహారంలో జిల్లాలోని 10 ఆసుపత్రులపై విజిలెన్స్ విభాగం మరియు వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర అధికారుల బృందం చేసిన తనిఖీలు ఆధారంగా హెల్త్ డైరెక్టర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి నుండి ఆ పది ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ వెంటనే రద్దుచేసి మూసివేయాలని వచ్చిన ఆదేశాల మేరకు దిగివ తెలిపిన ఆ పది ఆసుపత్రులకు 1) శ్రీ వినాయక హాస్పిటల్ 2) శ్రీ కర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ 3) సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ 4) వైష్ణవి హాస్పిటల్ 5) సుజాత హాస్పిటల్ 6) ఆరెంజ్ హాస్పిటల్ 7) న్యూ అమృత హాస్పిటల్ 8) మేఘ శ్రీ హాస్పిట్జల్ట్ 9) డాక్టర్ జే.ఆర్. ప్రసాద్ హాస్పిటల్ 10) గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లకు ఉత్తర్వులు జారీ చేసినట్టు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఉన్నతాధికారులు శనివారం మీడియాకు తెలిపారు.

### ప్రతిష్టాత్మకమైన ఐఎంఏకు తలవంపులు తెచ్చిన మాయగాళ్ళు

తెలంగాణ రాష్ట్రంతో పాటు ఉమ్మడి ఏపీ లోనే ఖమ్మం జిల్లా ఐఎంఎ కు ఒక ప్రతిష్టాత్మమైన, నిజాయితీ కలిగిన వ్యవస్థగా మంచి పేరు ఉంది. ఆధునిక ప్రయివేటు వైద్య రంగంలో హైదరాబాద్ తరువాత ఖమ్మం పేరు ప్రముఖంగా ఉంది. ఎన్నో ఉద్యమాలకు ఎన్నో చారిత్రక పోరాటాలకు సాక్షాత్తు తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి కూడా కేంద్ర బిందువుగా ఉన్న ఖమ్మం జిల్లా కు తల వంపులు తెచ్చేలా వ్యవహరించి చెయ్యని వైద్యానికి చేసినట్టుగా ప్రభుత్వాన్ని, ప్రభుత్వ పెద్దలను మోసం చేసి అడ్డంగా దొరికిపోయిన ఖమ్మంకు చెందిన వివిధ ప్రైవేట్ ఆస్పత్రులు తమ తప్పుడు విధానాలతో మచ్చ తెచ్చారని జిల్లాలో తీవ్రమైన చర్చానియాంశంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా 28 హాస్పిటల్స్ సీజ్ చేయగా అందులో 10 ఖమ్మం నగరానికి చెందినవి ఉండటం విశేషం. ఇక్కడ కొందరు వైద్యం ముసుగులో జరుగుతున్న అక్రమ వైద్యానికి నిలువెత్తు నిదర్శనమని చర్చ జరుగుతోంది.అందిన తాజా సమాచారం మేరకు ప్రస్తుతం ఆరోపణలు ఎదుర్కొని ప్రభుత్వానికి అడ్డంగా దొరికిన మాయగాళ్లు మరో పేరుతో కొత్త ఆసుపత్రులు నిర్మించి సరికొత్తగా వ్యవస్థలు నిర్మాణం చేసే అవకాశాలను ప్రభుత్వం పసిగట్టాలని ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖులు హెచ్చరిస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి వారికి హాస్పిటల్స్ ప్రారంభించే అవకాశాలను పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు.

# అదుపుతప్పి కారు బోల్తా...



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** కారు బోల్తా కొట్టిన ప్రమాద ఘటనలో తండ్రి కొడుకులకు గాయాలయ్యాయి. ఏలూరుకు చెందిన పల్లెల వీరభద్ర రావు అతని తండ్రి చలపతిరావు మద్దుకూరి లోని కుమార్తె ఇంటికి వచ్చి కారులో తిరుగు ప్రయాణమైయ్యారు. పెనుబల్లి మండలం కుప్పెనకుంట్ల గ్రామ పరిధిలో జాతీయ రహదారిపై కారు అదుపుతప్పి బోల్తా కొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న తండ్రీ కొడుకులకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు స్థానికులు వియ్యం బంజర్ గ్రామంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.ఈ ప్రమాదంలో ప్రాణాపాయం తప్పి స్వల్ప గాయలతో బయటపడటంతో స్థానికులు ఊపిరి పిలుచుకున్నారు.

# నయీమ్ ఖురేషికి గౌరవ డాక్టరేట్ పురస్కారం

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా నయీమ్ ఖురేషి మాట్లాడుతూ తన సేవలకు గుర్తింపు లభించడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యంగా నేను ఎంతో అభిమానించే నాయకుడు కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ అందుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుంది" అన్నారు. అలాగే ఈ గౌరవాన్ని అందజేసిన యూనివర్సిటీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నయీమ్ ఖురేషి కి పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, అబ్దుల్ రబ్, జమాత్ ఇస్లామే హిందీ జిల్లా అధ్యక్షులు ఉమర్ యజ్ఞని, కొత్తగూడెం జమాత్ ఇస్లామి హింద్ అధ్యక్షులు జహంగీర్, ఉర్దూఘర్ కార్యదర్శి ఎండి షరీఫ్, అంజుమన్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, కాంగ్రెస్ జిల్లా మైనారిటీ కార్యదర్శి ఎండి ఖమర్, ఎండి మోహిన్, ఆటో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి బాబు జాని ఖాన్, ఎండి జమాల్, ఎండి హమీద్, యాకుబ్ ఖాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెం విద్యుత్ శాఖ నిర్లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

ఈ విద్యుత్ శాఖ ఏఈ ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఉద్యోగం మీద ఎందుకంత నిర్లక్ష్యం. మంత్రి వచ్చిన కలెక్టర్ వచ్చిన కనీసం స్పందించడం లేదంటే ఈయనకు ఉద్యోగం మీద బాధ్యత ఉన్నట్టా లేనట్లా. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఇంత దారుణంగా ఉద్యోగం చేసిన వ్యక్తి బహుశా ఇతనే అయ్యుండొచ్చు పత్రికా విలేకరులు ఫోన్ చేసిన స్పందించిన వైనం ఇలాంటి వ్యక్తి జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

## ఘనంగా జైబాపు, జై భీం, జై సంవిధానం రాజ్యాంగ పరిరక్షణకై ప్రతిజ్ఞ కార్యక్రమం




**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము. చౌదరి ఆధ్వర్యంలో జైబాపు, జై భీం, జై సంవిధానం రాజ్యాంగ పరిరక్షణకై ప్రతిజ్ఞ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ హాజరై మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వ బీజేపీ పాలకులు దేశంలో భారత రాజ్యాంగం స్థానంలో మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయుటకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. సూర్య చంద్రులు ఉన్నంతకాలం భారతదేశంలో గాంధీజీ ఐడియాలజీని, డా,,బిఆర్ అంబేద్కర్ చే రచించబడిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నంతకాలం ఎవరూ మార్చలేరని చెప్పారు. ఈ సందర్భంగా హాజరైన కార్యకర్తలతో రాజ్యాంగ పరిరక్షణకై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జై బాపు, జై భీం, జై సంవిధానం, లక్ష్మీదేవిపల్లి మండల ఇంచార్జీ దళ్ సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూచిపూడి జగన్, ఏనుగుల అర్జున్ రావు,ఎల్లావుల పాపారావు, పూణెం శ్రీనివాస్, జిల్లా మైనార్టీ కార్యదర్శి గౌస్ పాషా,బలరాం నాయక్, బండ వెంకటేశ్వర్లు, ముద్దంగుల శేఖర్,గోలి శ్రీను, ఈశ్వర్, తరాల కుమార్, బుర్ర రామారావు, చంద్రారెడ్డి, ఏనుగుల వెంగళరావు, సతీష్ ఆర్.ఎం.పి, ప్రభాకర్ రెడ్డి, గౌరీ శంకర్, ఆకుతోట ఆంజనేయులు, బుర్ర వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల



**దమ్మపేట సూర్య ( మేజర్ న్యూస్ )** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖమాత్యులు తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు విదేశీ పర్యటనలో ఉన్న ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు కు శుభాకాంక్షలు తెలుపుతూ పాలనలో సమకూలిన దేశ నాయకులందరికీ ఆదర్శంగా నిలిచి కఠోర శ్రమ, ముందు చూపు, అభివృద్ధికి చిరునామాగా ఉండే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాలనలో అడుగడుగునా విజయం సాధించి ప్రజల మన్ననలు పొందాలని మంత్రి తుమ్మల ఆకాంక్షించారు ఆయన నాయకత్వం, క్రమశిక్షణ, నేటి తరం రాజకీయ నాయకులకు ఆదర్శమని తుమ్మల పేర్కొన్నారు ఈ దిశలోనే ఎక్కువకాలం ఆయన క్యాబినెట్లో పనిచేసిన మంత్రి తుమ్మల ఆయన ఇచ్చిన స్ఫూర్తి ఆదర్శప్రాయమని అన్నారు ఆయన ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని చంద్రబాబు పాలన లో ఆంధ్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు..

# వైభవంగా టీవీఆర్ఎన్ స్వామి పదవీ విరమణ, పుట్టినరోజు వేడుకలు







**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** ఇల్లందు మెయిన్ రోడ్ హై స్కూల్ హెడ్మాస్టర్, ఇల్లందు మండల విద్యాశాఖ అధికారి టీవీఆర్ఎన్ స్వామి పుట్టినరోజు వేడుకలను అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు మండలంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయునిలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పూలమాలలతో, పూల బొకేలతో, శాలవులతో భారీ ఎత్తున సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పూర్ణచంద్రరావు, ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్, టిజిబికేఎస్ రాష్ట్ర డిప్యూటీ చైర్మన్ సుదర్శనం రంగనాథ్, టిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పర్చూరు వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు అబ్దుల్ నబి, టిఆర్ఎస్ పార్టీ పట్టణ సీనియర్ నాయకులు జబ్బార్, టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ గిన్నారపు రాజేష్ తదితర నాయకులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మాట్లాడుతూ టివిఆర్ ఎన్ స్వామి మెయిన్ రోడ్డు జేబీఎస్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులుగా ఇల్లందు మండల విద్యాశాఖ అధికారిగా పనిచేస్తూ ఎంతో సౌమ్యుడిగా ఎంతోపేరు పొందారన్నారు. తన సంతానాన్ని మంచిగా క్రమశిక్షణగా చదివిస్తూ స్థిరపడేటట్టు చేశారని తెలిపారు. సామాజిక సేవకుడిగా, అవసరం మేరకు సహకరించే వాడుగా దయాగుణం, కనికరం, ఆప్యాయతను అనురాగాన్ని పంచుతూ సమర్ధుడిగా సమాజంలో ఒక ఉపాధ్యాయుడు ప్రధానోపాధ్యాయుడు మండల విద్యాశాఖ అధికారిగా ఎలా ఉండాలో అంతకుమించి మంచిగా ఉంటూ మండల ప్రభుత్వ పాఠశాలలను తన పని చేసిన పాఠశాలలోనూ మంచి ఫలితాలను రాబట్టి పేరు ప్రఖ్యాతలు పొందుటట్టు చేశారని అన్నారు. నలుగురికి ఆదర్శంగా నిలబడ్డాడని తెలిపారు. సత్కారాల అనంతరం లంచ్ ను ఏర్పాటు చేశారు. అధికారికంగా ఈనెల 30వ తేదీన, పదవీ విరమణ పొందుతున్న టీవీఆర్ఎన్ స్వామి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో శేషజీ జీవితం గడపాలని పలువురు వక్తులు కాంక్షించారు.

# భద్రాచలంలైన్స్ క్లబ్ అధ్యక్షులుగా కమల రాజశేఖర్

### ఏకగ్రీవంగా ఎన్నుకున్న లైన్స్ క్లబ్ సభ్యులు..



**భద్రాచలం సూర్య (మేజర్న్యూస్)–** భద్రాచలం లైన్స్ క్లబ్ 2025 బి 26 సంవత్సరానికి అధ్యక్షులుగా పి. కమలా రాజశేఖర్ని లైన్స్ క్లబ్ సభ్యులు శనివారం ఎన్నుకున్నారు. ఈ ఏడాది మే నెల వరకు ప్రస్తుత అధ్యక్షులు రామలింగేశ్వర రావు కొనసాగ నుండగా జూన్ 1వ తేదీ నుండి ప్రారంభమయ్యే లైన్ స్టిక్ సంవత్సరానికి కమల రాజశేఖర్ ఎన్నికయ్యారు. భద్రాచలం పట్టణానికి చెందిన ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ రాజశేఖర్ సతీమణి కమలా రాజశేఖర్. లైన్స్ క్లబ్ అధ్యక్షురాలుగా ఎన్నికైన కమల రాజశేఖర్ సామాజిక సేవలో ముందుండి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. జీయర్ మఠం నిర్వాహకులుగా శివానంద ఆశ్రమం సభ్యులుగా పని చేస్తూ పట్టణంలోని ఏ సామాజిక కార్యక్రమం జరిగిన ముందుండి ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారు. ప్రస్తుత అధ్యక్షులు సిహెచ్ రామలింగేశ్వర రావు కమల రాజశేఖర్ పేరును ప్రతిపాదించగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా కమల రాజశేఖర్ మాట్లాడుతూ సభ్యులందరూ తనపై నమ్మకంతో ఉంచిన బాధ్యతను తూచా తప్పకుండా అమలు చేసి లైన్స్ క్లబ్ భద్రాచలం కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకుని రావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే సభ్యులందరూ ఈరోజు ఎన్నుకున్నట్లుగానే ఏడాది ఎంత తనకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ నేతలు యోగి సూర్యనారాయణ అలుసుమిల్లి జగదీష్ హరిచంద్ర నాయక్ సీతారాం రెడ్డి జిఎస్ శంకర్రావు పరిమి సోమశేఖర్, జక్కం ప్రసాద్, గాదె మాధవరెడ్డి ,వివేకానంద, నక్క వెంకన్న, మినిస్టర్ కృష్ణ చారి ఉమామహేశ్వరరావు సిద్ధారెడ్డి, పలువురు పాల్గొన్నారు.

# కరకట్ట పునర్మాణం పనులు చేపట్టి లోతట్టు ప్రాంతాలను కాపాడాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుబాల నర్సారెడ్డి



**భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్)–** కరకట్ట ఎత్తు వెడల్పు పెంచి లూయిజుల మరమ్మతులు చేపట్టి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ ముదిరాజ్ బజార్, రామాలయ పరిసర ప్రాంతాలను వరద ముప్పు నుండి కాపాడాలి అని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంపీ నర్సారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిపిఐఎం ఇంటింటి సర్వేలో భాగంగా ముదిరాజ్ బజార్ రామాలయం ప్రాంతాలలో స్థానిక సంస్థల సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత ప్రజలు సిపిఐ ఎం బృందం దృష్టికి ముంపు సమస్యను తీసుకువస్తూ 2022 సంవత్సరంలో వచ్చిన వరదలతో ఈ ప్రాంత ప్రజలు సర్వం కోల్పోయారని మళ్లీ వర్షాకాలం రాబోయేలోపే కరకట్ట పనులు పూర్తి చేయాలని విన్నపించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను ఉద్దేశించి నర్సారెడ్డి మాట్లాడుతూ ముంపు సమస్య పరిష్కారం కోసం సిపిఐఎం ఆధ్వర్యంలో పాదయాత్ర సైతం చేసామని గుర్తు చేశారు. ఓ పక్క డంపింగ్ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే జూలై ఆగస్టు సెప్టెంబర్ మూడు నెలల పాటు వరదలతో ఈ ప్రాంతం అతలాకుతలమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దక్షిణయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం రామాలయ పరిషత్ ప్రాంతాలు గోదారి లో జల సమాధి అవుతుంటే పాలకులు నిమ్మకు నీరెక్కినట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ సంవత్సరం అధిక వర్షపాత నమోదయ్య అవకాశం ఉందని వాతావరణ అధికారులు హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు వెంటనే మేల్కొని కరకట్ట పూననిర్మాణ పనులు చేపట్టాలని లేనియెడల సీపీఐఎం ఆధ్వర్యంలో మరో ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పట్టణ కమిటీ సభ్యులు చుక్క మాధవరావు ధనకొండ రాఘవయ్య, శాఖ కార్యదర్శి ధనలక్ష్మి, ఆది, హైమావతి, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసినఎమ్మెల్యేపాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు సూర్య (మేజర్ న్యూస్) –** పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్లో మణుగూరు, మండలం బూర్గంపాడు, మండలంకి చెందిన 34 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ 12లక్షల 45వేలు విలువ గల సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అందజేసారు .ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీలను పరిశీలించిన జడ్పీ సీఈఓ నాగలక్ష్మి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)–** మండలంలోని వెంగన్నపాలెం పంచాయితీ, ఫారెస్ట్ నర్సరీ లను జడ్పీ సీఈఓ బి నాగలక్ష్మి పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన దరఖాస్తుల సంఖ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తు లను కేటగిరీ,యూనిట్ల వారీగా విభజించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి కరుణాకర్ రెడ్డి, ఎంపీ ఓ టి తులసీరామ్,ఈజీఎస్ ఏపీఓ రవికుమార్,జూలూరుపాడు ఫారెస్ట్ సెక్షన్ అధికారి హనుమంతు,పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మీపై చదువులు ... సమాజ శ్రేయస్సుకై తోడ్పాలి

### విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ప్రిన్సిపల్ వై చిన్నప్పయ్య



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందు నందు తృతీయ సంవత్సరం విద్యార్థులకు "ఫేర్ వెల్ డే" కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య మాట్లాడుతూ డిగ్రీ పూర్తి చేసిన అనంతరం విద్యార్థులు తమకు ఆసక్తి గల సబ్జెక్టులలో చదువులు చదివి భావి జీవితంలో స్థిరపడాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాని,మీ పై చదువులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేరుస్తూ, సమాజ శ్రేయస్సుకై తోడ్పాలని, విద్యార్థులకు దివేనలందిస్తూ, హితోపదేశం చేశారు. కార్యక్రమం విద్యార్థుల పాటలు, డాన్సులతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి ప్రభాకర్ రావు, డాక్టర్ బి నాగేశ్వర్ రావు, పి కృష్ణవేణి, డాక్టర్ పి వెంకటేశ్వర్లు, డాక్టర్ రాకేష్ శ్రీరామ, డాక్టర్ ఎం వెంకటేశ్వర్ రావు, డాక్టర్ జి శేఖర్, బి సరిత, టి సురేందర్, ఎస్ ఈశ్వర్, డాక్టర్ ఎం రాజు, డి వెంకటేశ్వర్లు టి శ్రీకాంత్ టి యువకుమార్, పి లక్ష్మణరావు, వై సుజాత తదితరులు పాల్గొన్నారు.

# 15వ వార్డు అంగన్వాడి కేంద్రంలో ఘనంగా గర్భిణి స్త్రీలకు స్త్రీమంతాలు



**ఇల్లందు,సూర్య(మేజర్న్యూస్)–** స్థానిక వెంగళరావు నగర్ కాలనీ 15 అవార్డు అంగన్వాడీ కేంద్ర పరిధిలోని పూలమాలి కుసుమ గర్భిణీ స్త్రీ సెంటర్ లో పెద్ద ఎత్తున మహిళల ఆధ్వర్యంలో శ్రీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మహిళలకు అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో అన్న ప్రసన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ రోహిణి ,టీచర్ అక్కిరాజు శారద, ఏఎన్ఎం మీనా ,శ్రీదేవి , ఆశ వర్కర్ విమల ,అంగన్వాడి ఆయా రజిత తో పాటు గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు, వారి తల్లులు వార్డు మహిళలు పాల్గొన్నారు.

# శివాలయం ముందు వంతెనను నిర్మాణం చేయాలి

### మంత్రి తుమ్మలను కోరిన చిన్న శెట్టి యుగంధర్..



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )** వర్షాకాలంలో పేరంటాళ్ల చెరువులో అధిక నీరు చేరి శివాలయం ప్రాంగణం వర్షపు నీరుతో మునిగిపోతుండటంతో శివాలయం ముందు అధిక వెడల్పు కలిగిన వంతెనను నిర్మాణం చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావును మండల కాంగ్రెస్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్ శనివారం గండుగులపల్లి లోని ఆయన నివాసంలో కలిసి కోరారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో శివాలయం ప్రాంతంలో నివాసితులు వర్షపు నీరుతో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి తుమ్మల ఆర్ అండ్ బి అధికారులతో చేరవాణిలో మాట్లాడి వంతెన నిర్మాణం కోసం అవసరమైన ఎస్టిమేషన్ తయారు చేయాలని అధికారులకు ఆదేశించారు. మంత్రి తుమ్మల చెరవతో శివాలయం పరిసర ప్రాంతాల్లో నీట మునుగుతున్న నివాసితుల ఇబ్బందులు తీరని నున్నట్లు ఆ ప్రాంతవాసులు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

## నిరుపయోగంగా ఉన్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ క్వార్టర్ పనులను పున ప్రారంభించిన ఎఫ్.ఎస్.ఓ.నాగరాజు



అశ్వాపురం, సూర్య(మేజర్ న్యూస్) : మండలపరిధిలోని మొండికుంట లోగల ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ క్వార్టర్ రాజీవ్ గాంధీ సెంటర్ ప్రధాన రహదారి సమీపంలో 1996 సంవత్సరంలో చీఫ్ కన్సర్వేటర్ ఫారెస్ట్ ఎస్ డి ముఖర్జీ ప్రారంభించారు. నూతన బిల్డింగ్ నిర్మాణం జరిగిన తర్వాత రెండు మూడు సంవత్సరాలు బీట్ ఆఫీసర్ దాని ఉపయోగించుకున్నారు. సుమారు 25 సంవత్సరాల నుండి ఉపయోగించుకోవడం నిరుపయోగంగా ఉన్నటువంటి బిల్డింగ్ శిథిలావస్థకు చేరువలో ఉండటంతో, పాటు స్థలం కబ్జా కు గురి అవుతుందని తన దృష్టికి రాగానే ప్రస్తుతం ఇర్వెండి ఇన్చార్జి ఎఫ్ఎస్ఓగా టువంటి నాగరాజు గార్డ్ క్వార్టర్ మరమ్మత్తులు చేపట్టి ఫారెస్ట్ ఎఫ్ బి ఓ నివాసముండేటట్లు పనులు ప్రారంభించినట్లు ఆయన తెలియజేశారు.

## పంచాయితీ కార్యదర్శి హరిబాబును సన్మానించిన కార్మికులు



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – జూలూరుపాడు గ్రామ పంచాయతీ ఇన్చార్జ్ కార్యదర్శి గా బాధ్యతలు నిర్వహించిన గార్లపాటి హరిబాబును గ్రామపంచాయతీ కార్మికులు శాలువాతో సత్కరించారు.సూరారం గ్రామ పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న హరిబాబు జూలూరుపాడు కు ఇన్చార్జ్ సెక్రటరీగా 8 నెలల పాటు బాధ్యతలు నిర్వహించారు.ప్రభుత్వం జూలూరుపాడు గ్రామ పంచాయతీకి పూర్తిస్థాయిలో కార్యదర్శిని నియమించడంతో హరిబాబు తిరిగి తన స్థానంలోకి వెళ్లారు.జూలూరుపాడు గ్రామపంచాయతీ కార్యదర్శిగా హరిబాబు చేసిన అభివృద్ధిని కొనియాడుతూ పంచాయితీ కార్మికులు,గ్రామస్తులు శాలువాతో సన్మానించి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు ముదిగొండ వంశి,షేక్ గౌస్ బాబా, మైకు నాగులు, నాగసామి,రమణ,గ్రామస్తులు గుండె పిన్ని వెంకటేశ్వర్లు,కల్లోజి రామస్వామి,మంద పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్‌ను పరామర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్ ను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా రెడ్యాలపాడులోని మాజీ ఎంపీపీ నివాసంలో ఆయనను పరామర్శించి పూర్తిగా కోలుకొనే వరకు ఇంటి వద్దనే ఉండి విశ్రాంతి తీసుకోవాలని మంత్రి తుమ్మల సూచించారు. అనంతరం శుక్రవారం వివాహం జరుపుకున్న నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, మండల కాంగ్రెస్ నాయకులు ఎర్రా వసంతరావు, తదితరులు ఉన్నారు.

## ముత్తినేని నాగేశ్వరరావు మృతి బాధాకరం : ఎమ్మెల్యే కూనంనేని



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్)– కేటీపీఎస్ రిటైర్డ్ ఉద్యోగి, ఎన్ హెచ్ 9 న్యూస్ చానల్ ఎండీ ముత్తినేని శ్రీను తండ్రి ముత్తినేని నాగేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతి వార్త తెలుసుకున్న కొత్తగూడెం శాసనసభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు శనివారం స్థానిక దమ్మపేట సెంటర్లోని ముత్తినేని శ్రీను నివాసానికి చేరుకొని నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కూనంనేని వెంట సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, ఉప్పుశెట్టి రాహుల్, అన్నారపు వెంకటేశ్వర్లు, వైఎస్ గిరి తదితరులు నివాళి అర్పించారు.

## వెదురు సాగు పై అవగాహన కల్పించాలి

### సెర్ప్ ఫార్మా డైరెక్టర్ రజిత



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)– జిల్లాలో వెదురు సాగుపై రైతులకు అవగాహన కల్పించి, వెదురు సాగు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సెర్ప్ ఫార్మా డైరెక్టర్ రజిత అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాలోని ఉమెన్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, సీఈవోలు, జిల్లా సమాఖ్య సభ్యులు, ఏపీఎం లతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి సెర్ప్ ఫార్మా డైరెక్టర్ రజిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా 2025–26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు జరిగిన మిర్చి కొనుగోలు వివరాలను డైరెక్టర్ రజిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ పీసీల ద్వారా ఇప్పటివరకు సుమారు రూ 1 కోటి టర్నోవర్ చేశారని ఇంకా టర్నోవర్ పెంచాలని అధికారులకు సూచించారు. గుండాల ములకలపల్లి, చంద్రుగొండ మండలంలో వెదురు రైతులకు గుర్తింపు, ఆన్లైన్ లో డేటా ఎంట్రీ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో రైతులకు వెదురు సాగు వల్ల కలిగే లాభాలు గురించి అవగాహన కల్పించాలని సూచించారు. సమీకృత వ్యవసాయం గురించి రైతులకు అవగాహన కల్పించాలని, నాచురల్ ఫార్మింగ్ సీఆర్పీల పనితీరు పై ఈ సమావేశంలో చర్చించారు.ఈ సమావేశంలో ఎఫ్‌పిసి కోఆర్డినేటర్ శ్రీనివాస్, టిపిఎం ఫార్మా వెంకయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నైనీ ఓపెన్ కాస్ట్ గని ప్రారంభంపై సి.ఎండీ ఎన్. బలరామ్ వీడియో కాన్ఫరెన్స్

### వీక్షించిన ఇల్లందు జీఎం కృష్ణయ్య, అధికారులు, యూనియన్ ప్రతినిధులు



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) – సింగరేణి సంస్థ సి.ఎండీ ఎన్. బలరామ్ నైనీ ఓపెన్ కాస్ట్ గని ప్రారంభం పై అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, విభాగ అధిపతులు, యూనియన్ ప్రతినిధులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చరిత్ర లో ఈ ఆర్థిక సంవత్సరం నుండి ఎన్నడూ లేని విధంగా తెలంగాణలోనే కాకుండా ఒరిస్సా రాష్ట్రం లో నూతన ఉపరితల గని ప్రారంభిస్తున్నాం అన్నారు. నైనీ ఓపెన్ కాస్ట్ గని లో 10 మీటర్ దగ్గర బొగ్గును చూసి చాలా ఆనందపడ్డామని అన్నారు. అలాగే నైనీ బ్లాక్ నుండి బొగ్గు ఉత్పత్తి ఈ ఏడాది నుండి మొదలు కావడంపట్ల సంస్థ డైరెక్టర్లకు, అన్ని ఏరియాల జి.యం లకు, విభాగ అధిపతులకు, యూనియన్ ప్రతినిధులకు, సంస్థ కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.ఆ తరువాత ఈ ఆర్థిక సంవత్సరానికి బొగ్గు ఉత్పత్తి రవాణా నిర్దేశించిన లక్ష్యాన్ని సకాలం లో పూర్తి చేయాలని, అన్ని ఏరియాలు తమకు కేటాయించిన లక్ష్యాలను సాధించడానికి కచ్చితమైన ప్రణాళికతో ముందుకు పోవాలని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ ప్రత్యేకంగా సమీక్షించి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా జీఎం వి.కృష్ణయ్య, అధికారుల సంఘం అధ్యక్షులు శివ ప్రసాద్ గుర్తింపు సంఘం జనరల్ సెక్రటరీ సారయ్య, ప్రాతినిధ్య సంఘం ఉపా అధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు నైనీ ఓపెన్ కాస్ట్ గని ఎంతగానో కృషి చేసినందుకు సింగరేణి సంస్థ సి.ఎండీ ఎన్. బలరామ్ అభినందనలు తెలిపారు.ఈ సమావేశంలో డైరెక్టర్ (ఓ.పి.) డైరెక్టర్ (పి అండ్ పి) డైరెక్టర్ (ఈ అండ్ ఎం) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇల్లందు ఏరియా జీఎం వి.కృష్ణయ్య, ఏ జి ఎం(ఐఇడి) యం.గిరిధర్ రావు, కోయగూడెం పి. ఓ. గోవిందా రావు జెకె. ఓసీ పి. ఓ. కృష్ణ మోహన్ డిజిఎం (పర్సనల్) జీవి. మోహనరావు అధికారుల సంఘం అధ్యక్షులు శివ ప్రసాద్ గుర్తింపు సంఘం జనరల్ సెక్రటరీ సారయ్య ప్రాతినిధ్య సంఘం ఉపా అధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కొండ రెడ్ల అధికారిగా చందా నరేష్



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్ )– ఐటీడీఏ కార్యాలయంలోని కొండరెడ్ల విభాగంలో కొండరెడ్ల అధికారిగా (పివిటిజి ) చందా నరేష్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన దమ్మపేట మండలం తాసిల్దారుగా పని చేస్తున్న ఆయనను భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో కొండరెడ్ల విభాగం ఖాళీగా ఉన్న పోస్టులో కొండరెడ్ల గిరిజనుల సంక్షేమ అధికారిగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినందున ఐటీడీఏ కొండ రెడ్ల విభాగం అధికారిగా బాధ్యతలు తీసుకున్నానని, మారుమూల ప్రాంతాలలో నివసించే కొండ రెడ్ల గిరిజనుల కుటుంబాలకు నా వంతు సహకారం అందించి వారి అభివృద్ధికి సంక్షేమానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

## ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించిన మణుగూరు మండల మున్నూరు కాపు సంఘ నాయకులు



మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్ ) – మణుగూరు ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ని మున్నూరు కాపు సంక్షేమ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కళ్యాణ మండపం నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్న విషయాన్ని వివరించి అక్కడే బోరును ఏర్పాటు చేయడానికి నిధులను మంజూరు చేయాలని . వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్నూరు కాపు కళ్యాణ మండపం నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తున్నందున వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు వన్నం కృష్ణ మోహన్,గాండ్ల సురేష్, మామిడిపల్లి సీతారాములు,ఎడవల్లి వెంకటయ్య, గాజుల రమేష్,మల్లె మొగ్గల రంగారావు, మర్రి సారంగపాణి, శివయ్య, దాచేపల్లి శ్రీనివాస్, గాండ్ల మల్లయ్య, భువనగిరి శివ సైదులు, పోట్ల ముత్తయ్య,ఏనుగుల శ్రీనివాస్, మిరియాల భాస్కర్, పులిశెట్టి బాబు, తుపూడి శ్రీనివాస్, లక్ష్మీశెట్టి ప్రసాద్, అడపాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లి పల్లవి వైన్‌షాప్‌లో చోరీ



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలో గల పల్లవి వైన్ షాపులో శు క్రవారం రాత్రి చోరీ జరిగింది. వైన్‌షాప్ కిటికీ గ్లాసులు పగలగొట్టి, ఇనుప చువ్వలను తొలగించి దుండగులు మద్యం బాటిళ్లు, రూ.20 వేల నగదు అపహరించుకుపోయినట్లు నిర్వాహకులు తెలిపారు. ఫిర్యాదు మేరకు టేకులపల్లి సీఐ తాటిపాముల సురేష్, ఎస్ఐ రాజేంద్ర వైన్‌షాపును పరిశీలించారు. క్లూస్ టీమ్ సహాయంతో ఆధారాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు.

# అకాల వర్షాలు వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి సిపిఎం డిమాండ్

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
స్థానిక సత్తుపల్లి రావి వీర వెంకయ్య భవన్లో సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ సమావేశం కొలికపోగు సర్వేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగా రావు మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు యార్డ్స్ ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నా సరైన సమయంలో మిల్లులు అలాట్మెంట్ కాకపోవడం వల్ల అకాల వర్షాలు బారిన పడిని రైతు తీవ్రంగా నష్టపోతున్నారు, దీనివల్ల ఆరుకాలం పండించి పంటను ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ రైతులు నష్టపోతున్నారు అదేవిధంగా మావిడి మొక్కజొన్న మిరప రైతులను కూడా ప్రభుత్వమే బాధ్యత వహించి కొనుగోలు చేసి రైతుల్ని ఆదుకోవాలని అన్నారు కొనుగోలు చేయడంలో దొడ్డ రకం గింజలు



మిల్లర్లు కోత విధించటం దారుణమని అన్నారు, యార్డ్స్ లో నల్ల పట్టాలు అందుబాటులో ఉంచాలని తేమశాతం తో సంబంధం లేకుండా త్వరగా రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రావుల రాజబాబు, చావా రమేష్, ఓలేటి శ్రీహరి, ఎస్ కే వలీ, చప్పిడి భాస్కర్, పాకలపాటి ఝాన్సీ, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి గ్రామపంచాయతీ ఎదుట గ్రామస్తులు ధర్నా..

## -సింగరేణి గ్రామ సమస్యలు పరిష్కారించాలని వినతి..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 19)సింగరేణి గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు పంచాయతీ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. గ్రామపంచాయతీలో అంతర్గత రహదారులు, సైడ్ డ్రైనేజీలు లేక దారులు అధ్వానంగా ఉన్నాయని, డ్రైనేజీలు, సీసీ రోడ్డులు వేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పధకాలకు చేసుకున్న దరఖాస్తులు వెంటనే పరిశీలించి లబ్ధిచేకూర్చలని నినదించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ మండల కేంద్రంలో సమస్యలు తిష్టవేశాయన్నారు. ప్రధాన రహదారికి ఇరువైపుల ఉన్న డ్రైనేజీ పూడిక తీయక దోమలకు నెలవుగా మారిందన్నారు. మంచినీటి సమస్య పరిష్కారానికి అన్నికాలనీలలో పైప్ లైన్ వేయాలన్నారు. రైల్వే లైన్ విస్తరణలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు కోల్పోతున్నారని, వారికి బహిరంగ మార్కెట్కు మూడిరతల పరిహారంతో పాటు పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేసారు.బీసీ హాస్టల్కు పక్కా భవనం, డీగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. పోడు సాగుచేసుకుంటున్న గిరిజనేతర పేదలకు



పోడుకు హక్కులు కల్పించాలన్నారు. ప్రభుత్వ పధకాలు దరఖాస్తుల చేయటంతోనే ఆగిందని వాటినే వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకుండా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు కే.ఉమావతి, తలారి దేవప్రకాష్, ముండ్ల ఏకాంబరం, అన్నవరపు కృష్ణ, పాసిన్ని నాగేశ్వరరావు, కరకపల్లి రాయమల్లు, కొండెబోయిన రమ్య, సంతోష్, సాత్విక్, రాజలింగం,తాళ్లూరి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు విశ్వనాధపల్లి గ్రామపంచాయతీలో సమస్యలపై పంచాయతీ కార్యదర్శికి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేసారు. ప్రభుత్వ పధకాలు వెంటనే అమలు చేయాలని డబల్ ఇండ్ల కాలనీకి వెళ్లు రహదారిని బీటీగా మార్చాలని, త్రాగునీరు, అంతర్గత రహదారులు, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని వినతిలో కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం)మండల కమిటీ సభ్యులు రేగళ్ల మంగయ్య, వల్లభినేని మురళి, నాయకులు షేక్ సైదులు,సురభి కొండలు, మేస్త్రీ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్ సర్వీస్ ను ప్రారంభించిన వైరా ఎమ్మెల్యే

## -ఇల్లందు నుండి డోర్నకల్ ఆర్టీసీ బస్సులు ప్రారంభించిన వైరా ఎమ్మెల్యే..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 19)ఇల్లందు నుండి కారేపల్లి, గేటుకారేపల్లి, కమలాపురం మీదిగా ఖమ్మం వరకు నడిచే నూతన ఆర్టీసీ సర్వీస్ ను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్నాయక్ శనివారం ప్రారంభించారు. ఉసిరికాయలపల్లి కోటమైసమ్మతల్లి ఆలయం



వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి పచ్చ జెండా ఊపి బస్ సర్వీస్ను ప్రారంభించారు. బస్ లో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రయాణించారు. అనంతరం ఎమ్మెల్యే సూర్యతండా ప్రాధమికొన్నత పాఠశాలలో సరస్వతి విగ్రహాన్ని ఎమ్మెల్యే అవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన గ్రామాలకు కలుపుతూ బస్ సర్వీస్ ప్రారంభించటం అనందంగా ఉందన్నారు. ఈ సర్వీస్ను గ్రామస్తులు వినియోగించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, బానోత్ దేవ్లానాయక్, ఇమ్మడి తిరుపతిరావు, అడ్డగోడ ఐలయ్య, మేదరి వీరప్రతాఫ్, గుగులోత్ భీముడు,పెద్దబోయిన ఉమాశంకర్, గుగులోత్ పద్మమంగ్యా ,ఎండీ.యాకూబ్ అలీ,నాగండ్ల జగన్,బోడా సెత్రాం,బానోత్ పద్మావతి,దారావత్ హేమలతబాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ నామ

**హైదరాబాద్ -సూర్య మేజర్ న్యూస్**
హైదరాబాద్ శంకరపల్లి వాస్తవ్యులు ఉడతనేని మధుసూదనరావు-జ్యోతిశ్రీల కుమారుడు వికాస్ చౌదరి వివాహం, ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణానికి చెందిన బొప్పన ఖాదర్ బాబు-ఉమాజ్యోతి ల కుమార్తె



నాగప్రియతో శుక్రవారం రాత్రి హైదరాబాద్లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై, నూతన వధూవరులను నిండు నూరేళ్లు అన్యోన్యంగా కలిసి సంతోషంగా దాంపత్య జీవితం సాగించాలని, అష్టైశ్వర్యాలు సుఖ, సంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు. వధూవరులకు ఉజ్వల భవిష్యత్తు కోరుతూ హృదయపూర్వక వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# సీయోను ప్రార్థన మందిరం రన్ ఫర్ జీసస్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
పెనుబల్లి మండలంలో రన్ ఫర్ జీసెస్ నిర్వహించారు. పెనుబల్లి మండల పాస్టర్స్ ఆధ్వర్యంలో ఏ సి సి అనుబంధంతో సుమారు 50 మందితో శనివారం తాళ్లపెంట సీయోని ప్రార్థన మందిరం పాస్టర్ మెసేజ్ నేతృత్వంలో క్రైస్తవ సోదరులు రన్ ఫర్ జీసస్ నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దేవదానం, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, కార్యదర్శి నాగేశ్వరరావు, ఏసు పాదం, మండలంలోని పాస్టర్లు, క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.




# పశువులకు ఉచితంగా గాలికుంటు టీకాలు

## మండల పశు వైద్య కారి డాక్టర్ నాగులు

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండలంలో వివిధ గ్రామాలలో ఉచితంగా గాలికుంటు టీకాలు నిర్వహించడం జరు గుతుంది ఇందులో బాగంగా రామాకిష్టపు రం గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది అని మండల పశువైద్య అధికారి డాక్టర్ నాగులు గారు ఒక ప్రకటనలో తెలిపారు రైతుల అందరు కూడా తమ గ్రామాలకు పశు వైద్య సిబ్బంది వచ్చినప్పుడు తప్పని సరిగా టీకాలు వేయించుకోవాలి లేని యెడల పశువులు రోగాల బారిన పడే అవకాశం ఉంది కావున పాడి రైతులు పశుపోశకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్.నాగులు ఒక ప్రకటనలో తెలిపారుఈ కార్యక్రమం లో పశువైద్య సిబ్బంది శిరీష, కార్తీక్, ధర్మ, లక్ష్మయ్య పాల్గొన్నారు



# అదుపుతప్పి కారు బోల్తా...



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
కారు బోల్తా కొట్టిన ప్రమాద ఘటనలో తండ్రి కొడుకులకు గాయాలయ్యాయి. ఏలూరుకు చెందిన పల్లెల వీరభద్ర రావు అతని తండ్రి చలపతిరావు మద్దుకూరి లోని కుమార్తె ఇంటికి వచ్చి కారులో తిరుగు ప్రయాణమైయ్యారు. పెనుబల్లి మండలం కుప్పెనకుంట్ల గ్రామ పరిధిలో జాతీయ రహదారిపై కారు అదుపుతప్పి బోల్తా కొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న తండ్రీ కొడుకులకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు స్థానికులు వియ్యం బంజర్ గ్రామంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.ఈ ప్రమాదంలో ప్రాణాపాయం తప్పి స్వల్ప గాయలతో బయటపడటంతో స్థానికులు ఊపిరి పిలుచుకున్నారు.

# ఘనంగా మాజీ మంత్రి పువ్వాడ జన్మదిన వేడుకలు..





**ఖమ్మం (సూర్య బ్యూరో):** మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మమత ఆసుపత్రి నందు తన తండ్రి పువ్వాడ నాగేశ్వరరావు తో కలిసి కేక్ కట్ చేసారు. అనంతరం మమత నందు అజయ్ కుమార్ ఇంటివద్ద పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పలువురి శుభాకాంక్షలు అందుకున్నారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయుటకు అన్ని నియోజకవర్గాల నుండి భారీగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలివచ్చారు. అనంతం మాజీ మంత్రి పువ్వాడ మాట్లాడుతూ నేను గత పది సంవత్సరాలుగా ప్రజల మధ్యలోనే అందర్ని నా కుటుంబ సభ్యులుగా భావిస్తూ ప్రతి సంవత్సరం నా పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్నాను అది నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. నేను ఈరోజు నా 59వ పుట్టినరోజు జరుపుకొని 60వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నానని ఇకనుండి నేను ఒక సీనియర్ నాయకుడిగా నా ప్రస్థానం కొనసాగుతుందని అందరు సీనియర్ నాయకులతో కలిసి పని చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా నగర



అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో గజమాలను క్రేన్ సహాయంతో వేసి ఘనంగా సత్కరించారు. యూత్ నాయకులు మాటేటి కిరణ్, మున్నా, చంటి, ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మరియు మాజీ ఎమ్మెల్యే మదనలాల్, డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సీనియర్ నాయకులు ఎస్బిఐ టి ఆర్ జె సి కృష్ణ లీడర్ కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మండల అధ్యక్షుడు వీరు నాయక్, మాజీ గ్రంధాలయ చైర్మన్ సి డబ్ల్యూ సి చైర్మన్ భారతి రాణి, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్, జేఏసీ బిచ్చాల తిరుమలరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు, కార్యదర్శి మెంతుల శ్రీశైలం, రైస్ మిల ర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వం౯రావు, రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం సభ్యులు మల్లాది టీఎన్జీవో నాయకులు అఫ్జల్ హాసన్, మహిళా నాయకురాలు కొల్లు పద్మ, పల్లా రాజశేఖర్, షకీనా మరియు పలువురు ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

---

## మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన వారి తల్లిదండ్రులకు జరిమానా

**-8 మంది మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన వారి తల్లిదండ్రులకు వేయి రూపాయలు జరిమానా విధించిన న్యాయస్థానం: ట్రాఫిక్ ఏసీపీ**



**ఖమ్మం సూర్య బ్యూరో**

వాహనాలు నడిపిన ఎనిమిది మంది మైనర్ల యొక్క తల్లిదండ్రులకు ఒక్కొక్కరికి వేయి రూపాయలు జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెల్లడించారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. ఇటీవల నగరంలో వాహనాల తనిఖీలు నిర్వహించగా.. వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్ల యొక్క తల్లిదండ్రుల పై కేసులు నమోదు చేసి వాహనమును సీజ్ చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా శ్రీమతి బి. నాగలక్ష్మి (4 వ అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (స్పెషల్ మొబైల్) న్యాయమూర్తి జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు తెలిపారు. అదేవిధంగా మద్యం తాగి వాహనం నడిపిన మరో వ్యక్తి కి రెండు వేల రూపాయలు విధించినట్లు తెలిపారు. కావున మైనర్ డ్రైవింగ్, డ్రంకన్ అండ్ డ్రైవ్ తనిఖీలపై ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని తెలిపారు. మైనర్లు ఎవరూ కూడా వాహనాలు నడపవద్దని.. పట్టుపడితే శిక్షలు తప్పవని సూచించారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 19) మండలంలో పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా టీకాల కార్యక్రమాన్ని శనివారం ప్రారంబించారు. పశువర్ధకశాఖ ఆధ్వంర్యంలో ఉచితంగా పశువులకు గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని కారేపల్లి మండలం లింగంబంజరలో నిర్వహించారు. ఈసందర్భంగా పశువైద్యురాలు కే.శ్యామల మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యాధి సోకితే పశువులు కృశించుక పోవటం, పాల ఉత్పత్తి పూర్తిగా తగ్గపోతాయన్నారు. ఈ వ్యాది సోకిన పశువులు మృత్యువాత పడే అవకాశంకూడా ఉంటుందనితెలిపారు. ఏడాదికి రెండు సార్లు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. ఈఅవకాశాన్ని పశువుల పోషకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో గోపాల మిత్ర రేగళ్ల మంగయ్య, సహాయకులు రవి, రైతులు సురపురెడ్డి ఇంద్రారెడ్డి, బాషం రామారావు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా పోషణ అభియాన్ కార్యక్రమం



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** మండల పరిధిలో గంగారం గ్రామంలో సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని రైతు వేదిక వద్ద గంగారం సెక్టార్ పరిధిలోని అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్న ప్రసన్న తో పాటు అక్షరాభ్యాస వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీల కేంద్రాల లక్ష్యం పోషకాహారం యొక్క ప్రాముఖ్యత పై వివరించారు. ఈ సందర్భంగా పలు చిత్రాలతో కూడిన ప్రదర్శనలు ఆహార పదార్థాలు ఆకట్టుకున్నాయి కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ కనకదుర్గ సెక్టార్ సూపర్వైజర్ గంగాజలం గంగారం పిఎసి వైద్యాధికారి అవినాష్ అంగన్వాడీ టీచర్లు ఆయాలు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

---

## తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి..

**-తాసిల్దార్ సంపత్ కుమార్**

**-కార్యదర్శులకు భూభారతిపై అవగాహణ**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 19) తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకవచ్చిందని సింగరేణి తహసీల్ధార్ ఎస్.సంపత్కుమార్ అన్నారు. శనివారం సింగరేణి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో భూ భారతిపై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమాన్ని ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్ ఆధ్యక్షతన ని ంగా తహసీల్ధార్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాలను రైతులకు వివరించాలన్నారు. మే మొదటి వారంలో అధికారులు గ్రామాల వారీగా సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారన్నారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్ కు లేదా సీసీఎల్ఏ కు అప్పీల్ చేసుకోవచ్చున్నారు. ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులోకి రానుందని తెలిపారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదన్నారు. భూహక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెండిరగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. వీటికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు వెలువడనున్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ సామినేని నర్సింహరావు, కార్యదర్శులు పాల్గొన్నారు.

---

## మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి

**-టీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, -మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు**



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత ఈనెల 21న మధిరలోని రెడ్డి గార్డెన్ లో జరిగే మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోని భవితకు బాటలు వేయాలని టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు లు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ... ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని సదుద్దేశంతో మెగా జాబ్ మేళ ద్వారా 80 కంపెనీలలో 5000 ఉద్యోగాలు కల్పించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుంచి అధిక సంఖ్యలో యువత, నిరుద్యోగులు యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి సుధీర్ బాబు, మధిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి, పర్సగాని వేణు, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కూరపాటి ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు భూక్య భద్రు నాయక్, బోనకల్, మధిర, చింతకాని, ఎర్రుపాలెం మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ తోట జనప్రియ కుమార్, పోచేపల్లి సురేష్ రామకృష్ణ బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# 3 నెలల్లో రైతు బజార్ నిర్మాణం పూర్తి ....

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు**

**-రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో రైతు బజార్ నిర్మాణానికి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అదనపు సదుపాయ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రఘునాథ పాలెం మండలంలో కూరగాయలు పండించుకునే రైతులకు లాభం చేకూర్చేలా మూడు నెలల్లో రైతు బజార్ నిర్మాణం పూర్తి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సింజెంటా కంపెనీ కార్పోరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) క్రింద నిర్మిస్తున్న రైతు బజార్ పనులకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అదనపు సదుపాయాల కల్పన పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, రైతుల ప్రోత్సాహంతో సింజెంటా కంపెనీ అంతర్జాతీయ కంపెనీగా ఎదిగిందని, కార్పోరేట్ సామాజిక బాధ్యత క్రింద రైతులకు అవసరమైన పనులు చేసేందుకు ముందుకు వచ్చారని మంత్రి తెలిపారు. రఘునాథపాలెం మండలంలో పేద, గిరిజన రైతులు కూరగాయలు పండించుకుని అమ్ముకుంటున్నారని, వారికోసం చిన్న రైతు బజార్ ఏర్పాటు చేస్తే రైతులకు, వినియోగదారులకు లాభం జరుగుతుందని అన్నారు. 3 నెలల్లో రైతు బజార్ నిర్మాణ పనులు పూర్తి చేస్తారని వీటిని సక్రమంగా వినియోగించుకోవాలని మంత్రి తెలిపారు. మండలంలో వేరే ప్రాంతాలలో పండించే రైతులు కూడా అవసరమైతే కూరగాయలు చెడిపోకుండా, ఖమ్మంకు తరలించేలా అదనపు వసతులు కల్పిస్తామని అన్నారు. ఖమ్మం నుండి తాజా కూరగాయలు మంచుకొండ రైతుబజార్ కు వచ్చి కొనుక్కునేలా పేరు తెచ్చుకోవాలని తెలిపారు. మండలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అంతకుముందు మంచుకొండ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన అదనపు సదుపాయ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జెడ్పి సిఇఓ దీక్షా





రైనా, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి భూ భారతి చట్టం...

**-జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ,-హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు నూతన భూ భారతి చట్టంలో చక్కని అవకాశం**

**-కూసుమంచి, తిరుమలాయపాలెం మండల కేంద్రాల్లో తెలంగాణ భూ భారతి చట్టం-2025 పై అవగాహన సదస్సును నిర్వహించిన ఇంచార్జ్ జిల్లా కలెక్టర్**






**ఖమ్మం సూర్య బ్యూరో/కూసుమంచి, తిరుమలాయపాలెం, ఏప్రిల్- 19**

భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. శనివారం ఇంచార్జ్ కలెక్టర్, కూసుమంచి మండలం పాలేరులోని పి.వి.ఆర్. కళ్యాణ మండపం, తిరుమలాయపాలెం మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టంపై అవగాహన సదస్సును ఖమ్మం ఆర్డీవో నరసింహారావు తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్ట అమలుకు పైలెట్ ప్రాజెక్టు క్రింద రాష్ట్రంలో ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలాన్ని ఎంపిక చేయడం హర్షనీయమని అన్నారు. భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై జిల్లాలో అవగాహన సదస్సులను నిర్వహించుకుంటున్నట్లు అన్నారు. గత ధరణిలో లేని అనేక వెసులుబాటులను నూతన చట్టం భూ భారతిలో పొందుపరచడం జరిగిందని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను ఇంచార్జ్ కలెక్టర్ వివరిస్తూ, భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, సాదా బైనామాలకు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయ సహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. భూ భారతి చట్టం, భూములకు సంబంధించి అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. పాత పోర్టల్ ధరణి నుండి క్రొత్త పోర్టల్ భూ భారతికి షిఫ్ట్ అవుతున్నందున లోటుపాట్లు, ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్ళడానికి పైలట్ స్టడీకి రాష్ట్రంలో 4 మండలాలు ప్రభుత్వం ఎంపిక చేసిందని, అందులో మన జిల్లాలో నేలక ొండపల్లి మండలాన్ని ఎంపిక చేశారని, ఇది రాష్ట్రం తరపున పెద్ద బాధ్య తని, అందరం కలిసి నెరవేర్చాలని అన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో చట్టంపై అవగాహన కార్యక్ర మాలకు కార్యాచరణ చేశామన్నారు. కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర సింహరావు భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పిల్ వ్యవస్థ లేదని, ఇప్పుడు రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశానికి సంబంధించి భూ భారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు



సంబంధించిన వివరాలను పరిశీలించ ుకోవచ్చని తెలిపారు. భూమి హక్కుల రికార్డు నిర్వహణతో ఎవరు భూమికి యజమానో స్పష్టత వస్తుందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డులో లేని వారు హక్కుల రికార్డు లో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరంలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. భూమి హక్కుల రికార్డులు భూ భారతి పోర్టల్ లో అందరికి అందుబాటులో వుంటాయన్నారు. ఎవరైనా భూ హక్కుల రికార్డు సర్టిఫైడ్ కాపీ కావాలంటే భూ భారతిలో ఉన్న ఫారంలో పది రూపాయల ఫీజు చెల్లించి దరఖాస్తు చేయాలని, తహసీల్దార్ సర్టిఫైడ్ కాపీ జారీచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేశ్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, కూసుమంచి, తిరుమలాయపాలెం ఇంచార్జ్ తహసీల్దార్లు కరుణశ్రీ, సుధీర్ ఎంపిడివోలు వేణుగోపాల్ రెడ్డి, సిలార్ సాహెబ్, మండల వ్యవసాయ అధికారిణి రాధ, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్య కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి..

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**-కూసుమంచి మండలం పాలేరు ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చెందిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జిల్లాలో ధాన్య కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ కూసుమంచి మండలం లోని పాలేరు లో ఏర్పాటుచేసిన ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, కొనుగోలు కేంద్రంలో ఇప్పటివరకు సేకరించిన ధాన్యం వివరాలు, ట్యాబ్ ఎంట్రీ, రైతులకు డబ్బు చెల్లింపు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం వచ్చిన వెంటనే నాణ్యతా ప్రమాణాలు పరిశీలించాలని, కొనుగోలు చేసిన ధాన్యం ట్యాబ్ ఎంట్రీ చేసి, సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో ఏర్పాటుచేసిన ఆటోమేటిక్ ప్యాడీ క్లినర్ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు. పనితీరును అధికారులు, రైతులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాల కల్పన చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, అధికారులు తదితరులు ఉన్నారు.

# నేడు కల్లూరుకి ఎమ్మెల్సీ కవిత

**కల్లూరు ఏప్రిల్19(సూర్య న్యూస్):**



తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేడు కల్లూరు రానున్నారు. మండల పరిధి లింగాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ దేవరపల్లి అరుణ నాగ ప్రసాద్ నూతన గృహప్రవేశం సందర్భంగా వారి ఆహ్వానం మేరకు ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు లింగాల గ్రామానికి వస్తున్నారని వారితో పాటు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరుకానున్నారని , బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని డి ఎన్ పి అధినేత, డిపిఆర్ ట్రస్ట్ చైర్మన్ దేవరపల్లి పట్టాభిరామ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు మంజూరు చేస్తాం..

## -ఎమ్మెల్యే జారె ఆదినారాయణ..

**దమ్మపేట, సూర్య ( మేజర్ న్యూస్) -**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమంలో ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు మంజూరు చేస్తామని అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ అన్నారు. మండల పరిధిలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఆవరణలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు సమర్ధవంతంగా పనిచేసే ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మాణం జరిగేలా చూడాలన్నారు. ఈ క్రమంలోనే అధికారులు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా ఇళ్ల నిర్మాణమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కు అర్హుల ను గుర్తించే పూర్తి బాధ్యత కమిటీలదేనని అధికారులు కమిటీలు సమన్వయంతో పనిచేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి పేరు ప్రఖ్యాతలు





తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. మొదటి విడతలో ఇల్లు రానివాళ్లు బాధపడవలసిన అవసరం లేదని రెండో విడతలో తప్పకుండా ఇల్లును మంజూరు చేసే బాధ్యతను తను తీసుకుంటానన్నారు. ఈ క్రమంలోనే ఇల్లు మంజూరైన లబ్ధిదారులు శంకుస్థాపన అనంతరం ఇల్లు ప్రారంభించిన వెనువెంటనే ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని బిల్లలతో సంబంధం లేకుండా ఇంటి నిర్మాణం చేపట్టేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికారులు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా ఎస్ పి ని సన్మానించిన అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ,దళిత సంఘాలు

**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్)-**

కొత్తగూడెం బాబాసాహెబ్ డా.బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించుటకు పూర్తి సహాయ సహకారాలు అందించిన జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్ పి ని అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ, దళిత సంఘాల ఆధ్వర్యంలో శాలువ కప్పి గౌతమ బుద్ధుడి చిత్రపటాన్ని బహూకరించి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర బాధ్యులు జే.బి.శౌరి ,అంబేద్కర్ ఉత్సవ కమిటీ కన్వీనర్ మారపాక రమేష్,దళిత సంఘ నాయకులు మాట్లాడుతూ కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ లో గతంలో ఎన్నడూ లేనివిధంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ వేడుకలని నిర్వహించారన్నారు. పోలీస్ డిపార్ట్మెంట్ వారు ఈ సంధర్భంగా ఎంతో సహకరిస్తూ శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగనీయకుండా ట్రాఫిక్ ని డైవర్ట్ చేస్తూ వేలాదిగా వచ్చినటువంటి ప్రజలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించారన్నారు. మూడు రోజుల ముందు నుండే పోలీసు వారు కమిటీ వారిని



సమన్వయం చేస్తూ అంబేద్కర్ ఉత్సవాన్ని ఘనంగా జరపడానికి ఎంతో సహకరించారని ఈ సందర్భంగా వక్తలు ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర బాధ్యులు జేబీ శౌరి,కూసపాటి శ్రీనివాస్ మాదిగ,మధుసూదన్ చిన్ని,మంద హనుమంతు,హై కోర్టు న్యాయవాది యెర్రా కామేష్,సుబ్బారావు నాగేందర్ బుస్సి,చదలవాడ సూరి,మందా సాంబయ్య,గడ్డం రాజశేఖర్,అజ్మీర సురేష్ నాయక్, దాసరి సారథి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్‌తో నిరుపేదలకు ఊరట

## - ఖమ్మంరూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ లబ్ధిదారుల చెక్కుల పంపిణీలో దయాకర్ రెడ్డి

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

సీఎం రిలీఫ్ ఫండ్ తో నిరుపేదలకు ఎంతో ఊరట కలుగుతోందని, అనారోగ్యంతో సతమతమవుతూ వైద్యం చ ఇబ్బంది పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఆర్థిక చేయూత కలుగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగింది. 101మంది లబ్ధిదారులకు సుమారు రూ. 35లక్షల విలువ చేసే చెక్కులను అందించారు.



ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ అనంతరం ఆయన మాట్లాడుతూ... మంత్రి పొంగులేటి సిఫారసుతో నియోజకవర్గానికి చెందిన అనేక మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు అనతి కాలంలోనే చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయన నేతృత్వంలో పాలేరు నియోజకవర్గం కొత్త పుంతలు తొక్కుందని అభివర్ణించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు కావాల్సిన సౌకర్యాలను సమకూర్చేందుకు మంత్రి పొంగులేటి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే దాదాపుగా అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుతో పాటు విద్యుత్ సమస్య లేకుండా చూడటం, చెక్ డ్యాంలను ఏర్పాటు చేయించడం మొదలగు అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు.

# అక్రమంగా పశువుల తరలిస్తున్న ఎద్దులను స్వాధీనం

## - గోశాలకు తరలింపు.

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-**



మండల పరిధిలోని తుమ్మలచెరువు రోడ్డుపై సీతారామ కెనాల్ వెంబడి అక్రమంగా తరలిస్తున్న పశువుల రవాణాపై పోలీసులు తనిఖీలు నిర్వహించి 41 పశువులను స్వాధీనం చేసుకున్నారు. అశ్వాపురం పోలీస్ స్టేషన్ సీఐ అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎస్సై తిరుపతి రావు సిబ్బందితో . తగిన అనుమతులు లేకుండా తరలించబడుతున్న ఈ పశువులు చర్ల, వెంకటాపురం, వాజేడు ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు సమాచారం. సమయస్ఫూర్తితో స్పందించిన పోలీసులు, పశువులను తక్షణమే స్వాధీనం చేసుకుని వాహనాలలో పాల్వంచ గోశాలకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి రావు తెలిపారు.

# వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)-**



మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో శివలింగాపురం ఏరియాలో రూ 3 కోట్ల వ్యయంతో 16 లక్షల లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం రిబ్బన్ కట్ చేసి భూమిపూజ నిర్వహించారు. అనంతరం వాటర్ ట్యాంక్ నిర్మాణ ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శివలింగాపురంలో 16 లక్షల లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్ నిర్మించుకోవడం చాలా సంతోషకరమని మరి కొద్ది నెలలలో మున్సిపాలిటీ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు నీటి బాధలు తప్పుతాయన్నారు. ప్రతి కుటుంబానికి త్రాగునీరు అందిస్తామని వాటర్ ట్యాంక్ కట్టడంలో నాణ్యతలో ఏమాత్రం రాజీ పడకుండా నాణ్యతగా వాటర్ ట్యాంక్ పూర్తిచేసి ప్రజలకు త్రాగునీరు అందుబాటులోకి తేవాలని మున్సిపాలిటీ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని తెలియజేశారు. ప్రజలు త్రాగునీరు సమస్యలతో బాధపడుతున్న తరుణంలో ప్రజల కోరిక మేరకు వాటర్ ట్యాంక్ నిధులు మంజూరు చేసిన పాయం వెంకటేశ్వర్లుకి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మణుగూరు ఎమ్మార్వో రాఘవ రెడ్డి గ,ఎంపీడీవో శ్రీనివాస రావు ,మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గారు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ ,టౌన్ అధ్యక్షులు శివ సైదులు , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు

## -భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



శనివారం ఎదులాపురం మున్సిపాలిటీ,కరుణగిరి చర్చ్ ఎదురుగా తారకరామా ఆటోనగర్ వారి ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది.మల్లారెడ్డి,ధరావత్.రామ్మూర్తి నాయక్,భూక్యా సురేష్ నాయక్, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు చంద్రగిరి.నగేష్,ఏనుగు మహేష్, తారకరామ ఆటోనగర్ సభ్యులు,నాయకులు,అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి నూతన చట్టం భూ వివాదాల పరిష్కారానికి దోహదం చేస్తుంది

**–భూ భారతి చట్టం పై రెవిన్యూ అవగాహన**

**– జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత**





**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని జిల్లా పంచాయతీ అధికారి, మధిర నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఆశాలత అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదిక వద్ద భూభారతి నూతన చట్టంపై మండలంలోని వివిధ శాఖల అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ భూభారతి చట్టంపై, అందులోని అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, దీనిని పూర్తి స్థాయిలో రైతులు సద్వినియోగం చేసుకునే విధంగా గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈనెల 24న స్థానిక ఎస్సార్ కళ్యాణ మండపంలో భూభారతి చట్టం- 2025 సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎంపీడీఓ ఆర్ రమాదేవి, ఎంఈఓ దామాల పుల్లయ్య, మెడికల్ ఆఫీసర్ డా. వేముల స్రవంతి,వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల కుటుంబాలను పరామర్శించిన డిసిసిబి డైరెక్టర్ మల్లి బాబు యాదవ్



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల అనారోగ్యంతో మరణించిన కామేపల్లి మండలం, పండితాపురం గ్రామానికి చెందిన బానోత్ రాములు మరియు రుక్కి తండ గ్రామపంచాయతీ బండిపాడు గ్రామానికి చెందిన కుర్సం బిక్షంగారి దశదినకర్మ కార్యక్రమాలలో డిసిసిబి డైరెక్టర్, మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాలవేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ యజమానిలేని లోటు ఆ కుటుంబానికి ఎంతో నష్టమని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబాలను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, నేనున్నాను అంటూ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బానోత్ నరసింహ నాయక్, బానోతు భీముడు, బానోత్ వీరన్న, బాసు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, మేకల మల్లికార్జునరావు, కుర్సం రవి కుర్సం నాగేశ్వరరావు, కుర్సం శ్రీనివాస్, గుగులోత్ రవి జాటోత్ మంగుతు,, ముత్తెబోయిన సత్యనారాయణ, జాటోత్ సుక్కో, నాగరాజు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి చదువుకు స్ఫూర్తి ఫౌండేషన్ చేయూత

**– స్ఫూర్తి ఫౌండేషన్ సేవలు అభినందనీయంలి**

**– స్ఫూర్తి ఫౌండేషన్ బాద్యులకు కృతజ్ఞతలు తెలిపిన చిన్నారి తల్లిదండ్రులు**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఏప్రిల్ 19 :**



ఓ నిరుపేద చిన్నారి చదువుకు స్ఫూర్తి పౌండేషన్ చేయూత నందించి పెద్ద మనస్సు చాటుకుంది.పట్టణంలోని తల్లాడ మండల పరిధి రామానుజవరం గ్రామానికి చెందిన ఆనందకుమార్, పద్మ గత 20 సంవత్సరాలుగా కల్లూరులో అక్కడక్కడ అద్దె భవనాల్లో నివాసము ఉంటూ కల్లూరులోనే స్థిర పడ్డారు అందులో బాగంగా వారి దంపతుల కుమార్తె వేల్పుల చిన్ని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మారుతీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ భద్రాచలం లో నర్సింగ్ 3 వ సంవత్సరం విద్యను అభ్యసిస్తుంది. నిరుపేద కుటుంబం కావటం, ఈ మద్యనే ఆనందకుమార్ గుండె సంబందిత చికిత్స చేయించుకోవటంతో ఆర్దిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. లారీ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తన్న ఆనంద్ రావు విధులకు కూడా వెళ్ళలేఖ పోవటంతో ఇల్లు గడిచే పరిస్థితి కూడా కనాకష్టంగా మరింది.ఈ సమయంలో చిన్నారి కాలేజ్ ఫీజు చెల్లించాల్సి రావటంతో రెక్కాడితే కాని డొక్కాడని కుటుంబం తీవ్ర మానసిక వేధనకు గురైంది. విషయం తెలుసుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు పరకా రామారావు మానవతా దృక్పథంతో విషయాన్ని స్ఫూర్తి ఫౌండేషన్ దృష్టికి తీసుకువెళ్ళటంతో స్పందించిన ఫౌండేషన్ బాద్యులు విద్యకు అయ్యే ఖర్చు మొత్తం రూ. 75 వేల చెక్కును శనివారం చిన్నారి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధులకు, ఉపాద్యాయులు వరకా రామారావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. తమకు సహకరించిన స్ఫూర్తి ఫౌండేషన్ దాతలకు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి...

**– భూ సేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ రాజేశ్వరి**

**–భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం**

**–నేలకొండపల్లి మండలం మంగాపురం తాండ, నేలకొండపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను తనిఖీ చేసిన భూ సేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):/నేలకొండపల్లి, ఏప్రిల్ -19**

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని భూ సేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్, పాలేరు నియోజకవర్గ ఇంచార్జ అధికారిణి ఎం. రాజేశ్వరి తెలిపారు. శనివారం నేలకొండపల్లి మండలం మంగాపురం తాండ, నేలకొండపల్లి గ్రామాలలో చేపట్టిన రెవెన్యూ సదస్సులను నియోజకవర్గ ఇంచార్జ్ అధికారిణి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిస్టర్లు, దరఖాస్తుదారులకు ఇస్తున్న రశీదు, ఏ ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నది పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ అధికారిణి మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్ధం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చున్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని ఇంచార్జ కలెక్టర్ తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని ఇంచార్జ అధికారిణి అన్నారు. మంగాపురం తండా గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 223, నేలకొండపల్లి గ్రామానికి సంబంధించి 52 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, నాయబ్ తహసీల్దార్ ఇమ్రాన్, ఆర్ఐ లు శ్రీనివాస్, రవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టము 2025 ను వ్యతిరేకస్తూ ముస్లిం ఐక్య సంఘం నిరసన

**మధిర, సూర్యమేజర్ న్యూస్:**



ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం మధిర పట్టణము నందు వక్ఫ్ సవరణ చట్టము 2025 ను వ్యతిరేకస్తూవైయస్సార్ సెంటర్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరంఅంబేద్కర్ విగ్రహానికి, స్థానిక తహసిల్దార్ కి మెమోరాండం సమర్పించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింలకు నష్ట దాయకముగా నున్న ఈ నల్ల చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.వక్ఫ్ సవరణ చట్టం 2025 రద్దు చేయాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని,రాజ్యాంగాన్ని కాపాడాలని, సర్వ మతాల ఐక్యత వర్ధిల్లాలని, వక్ఫ్ ఆస్తులు రక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ ఇషాఅతి, ప్రధాన కార్యదర్శి జనాబ్ షేక్ మొహమ్మద్ గౌసుద్దీన్, కోశాధికారి జనాబ్ షేక్ నాగుల్ మీరా, మధిర మండల కమిటీ అధ్యక్షులు జనాబ్ షేక్ గాలిబ్ సాహెబ్, ఉపాధ్యక్షులు యండి జమీర్, షేక్ సైదులు, ఎర్రుపాలెం మండల కమిటీ ప్రధాన కార్యదర్శి షేక్ మొహమ్మద్ రఫీ, కోశాధికారి షేక్ నాగుల్ మీరా, బోనకల్ మండలం అధ్యక్షులు జనాబ్ షేక్ మహబూబ్ పాషా, షేక్ జానీ మియా మరియు కాంగ్రెస్ పార్టీ శ్రీ సూరం శెట్టి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులువెంకట రమణ గుప్తా, సిపిఐ నాయకులు బెజవాడ రవిబాబు, సిపిఎం నాయకులు నరసయ్య తదితరులు వారు పాల్గొన్నారు.

# చుక్కల దుప్పి పై వీధి కుక్కల దాడి

**– దుప్పికి చికిత్స అందించి నీలాద్రీ అర్బన్ పార్క్ లో వదిలేసిన ఫారెస్ట్ అధికారులు.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** మండల పరిధిలో గౌరీగూడెం గ్రామంలో చుక్కల దుప్పి పై వీధి కుక్కలు దాడి చేసి గాయాపర్చచిన సంఘటన శనివారం చోటు చేసుకున్నది. స్థానిక గ్రామస్తులు కుక్కల భారీ నుండి చుక్కల దుప్పి ని కాపాడి ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించటంతో తీవ్ర గాయాలతో ఉన్న చుక్కల దుప్పికి చికిత్స అందించి నీలాద్రీ అర్బన్ పార్క్ లో వదిలేశారు. అయితే నీలాద్రీ అర్బన్ పార్క్ లో నీటి సదుపాయం సరిగ్గా లేక పోవటంతో వన్యప్రాణులు అర్బన్ పార్క్ దాటి సమీప గ్రామాల్లోకి ప్రవేశించి కుక్కల భారీన పడి గాయాలు పాలు అవుతున్నాయి అని ఇప్పటికే చాలా దుప్పులు కుక్కల బారీన పడి మృత్యువాత పడుతున్న వన్య ప్రాణుల సంరక్షణ గాలికి వదిలేసి నిర్లక్ష్యం గా ఉన్న అటవీ శాఖ అధికారులపై వన్యప్రాణుల ప్రేమికులు,స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# సన్నబియ్యం పంపిణీ విప్లవాత్మక నిర్ణయం

**–జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్**

**–సన్నబియ్యం లబ్ధిదారిని ఇంట్లో భోజనం**





**ఖమ్మం (సూర్య బ్యూరో):** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ విప్లవాత్మక నిర్ణయమని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తనయుడు తుమ్మల యుగంధర్ స్థానిక డివిజన్ కార్పొరేటర్ పాకలపాటి విజయ నిర్మల శేషగిరి తో కలసి సన్నబియ్యం సంబరాల్లో భాగంగా ఖమ్మం నగరంలో 42వ డివిజన్ లో సన్నబియ్యం లబ్దిదారు కొప్పుల విజయలక్ష్మి ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదల కడుపు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశంలోనే ఎక్కడా లేని విధంగా పెద్దలందరూ కడుపు నిండా తినాలనే ఒక మంచి నిర్ణయంతో సన్నబియ్యం పంపిణీ కి శ్రీకారం చుట్టడం చరిత్రలో నిలుస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు %వీణ%.ఖాదర్ బాబా, అశ్రిఫ్,డివిజన్ ప్రెసిడెంట్ గౌస్ పాషా,సామద్,కుమ్మరినరేష్,మహబూబ్,గౌస్,షోకత్, మైబు, ముజైద్,అశోక్,నాగేంద్ర కుమార్,చక్రి, రషీద్,రమేష్,రాంబాబు, రాజీ,సురేష్,నిర్మల,పర్వీన్,నసీమ, మొదలవారు పాల్గొన్నారు.

# తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షల కొరకు ఈ నెల 21 నుండి హాల్ టికెట్స్ పొందాలి...

**–జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ**

**ఖమ్మం (సూర్య బ్యూరో):** తెలంగాణ మోడల్ స్కూల్ 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు జరుగు ప్రవేశ పరీక్షల కొరకు విద్యార్థులు ఈ నెల 21 నుండి http://telanganams.cgg.gov.in వెబ్సైట్ నుండి హాల్ టికెట్స్ పొందవచ్చని జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 27 న (ఆదివారం)నాడు 6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, 7వ, 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు తెలంగాణా మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలు నిర్వహించబడతాయని జిల్లా విద్యాశాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తిరుమలాయపాలెం మండల కేంద్రంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

**– ప్రభుత్వ భూములు దోచుకున్న నాయకులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరుతున్నారని**

**– అటువంటి నాయకుల నుండి ప్రభుత్వ భూములు కాపాడాలని ఇన్చార్జి కలెక్టర్ కి వినతి**






**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ చట్టం, భూ భారతి తో భూ సమస్యలు పరిష్కారమవుతాయని ఖమ్మం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శ్రీజ అన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద శనివారం భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శ్రీజ ఆర్డీవో నరసింహారావు పాల్గొని రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చట్టంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ మాట్లాడుతూ భూ భారతి చట్టాన్ని ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించి అమలులోకి తీసుకొని వచ్చారన్నారు. ఈ చట్టంలో అంశాలను రైతులకు చేర వేయాలనే రైతులకు అవగాహన సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తుందని చెప్పారు. ఈ చట్టం ప్రకారం గ్రామంలో ప్రతీ సంవత్సరం సవరించిన భూ రికార్డులను ఎప్పటికప్పుడు హక్కు దారుల వివరాలను ప్రదర్శిస్తారని తెలిపారు. భూ హక్కులు ప్రజలకు అందే విధంగా ఈ చట్టం ప్రవేశం పెట్టామని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని చెప్పారు. భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ కోసం రూ.2500 ఫీజు చెల్లించాలని, దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసీల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని, లేకుంటే గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని చెప్పారు. భూమి హక్కు కలిగిన రైతులందరికీ రూ.300 రూపాయల ఫీజు తో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు.భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ భూములు దోచుకున్న వారే ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరుతున్నారని అటువంటి నాయకుల నుండి ప్రభుత్వ భూములు కాపాడాలని ఇన్చార్జి కలెక్టర్ కి వినతి ఈ కార్యక్రమంలో ఆర్డిఓ నరసింహారావు పాలేరు ఇంచార్జ్ డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి సరిత ఎంపీడీవో సెక్షిలార్ సాహెబ్ ఇంచార్జ్ జి సుధీర్ మండల వ్యవసాయ శాఖ అధికారి సీతారామరెడ్డి స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ తిరుమలాయపాలెం పిఎసీస్ చైర్మన్ వేణుగోపాల్ పోట్ల కిరణ్ స్థానిక నాయకులు స్థానిక ప్రజాసంఘాల నాయకులు రైతులు పాల్గొన్నారు.

---

# మధిరలో రూ.7233 లక్షల అభివృద్ధి పనులకు

# నేడు శంకుస్థాపన చేయనున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**–మధిర మండలం సిరిపురంలో చెక్ డ్యాం, ఐటిఐ కళాశాల, జూనియర్ కళాశాల భవనాలకు శంకుస్థాపన చేయనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, –మహాదేవపురం, రాయపట్నం గ్రామాల్లో లిఫ్ట్ ఇరిగేషన్, అంబారుపేటలో ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన**

**–ఈనెల 21న మధిరలో నిర్వహించే మెగా జాబ్ మేళాను ప్రారంభించనున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,**

**–5000 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించే లక్ష్యంగా జరగనున్న మెగా జాబ్ మేళా**



**ఖమ్మం (సూర్య బ్యూరో):** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆది, సోమవారాల్లో ఖమ్మం జిల్లా, మధిర నియోజకవర్గంలో పర్యటిస్తారు. ఆదివారం మధిర మండలంలోని పలు గ్రామాల్లో రూ.7233 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. సోమవారం నాడు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సారధ్యంలో మధిర పట్టణంలో నిర్వహించే మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొంటారు. ఆదివారం హైదరాబాద్ ప్రజా భవన్ నుంచి రోడ్డు మార్గం ద్వారా మధిర మండలం సిరిపురం గ్రామానికి చేరుకుంటారు. సిరిపురం గ్రామంలో జిల్లా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికిన అనంతరం 471 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న చెక్ డ్యాం పనులకు శంకుస్థాపన చేస్తారు. అదే విధంగా గ్రామంలో 500 లక్షల రూపాయలతో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన సముదాయానికి శంకుస్థాపన చేస్తారు. 1137.21 లక్షల రూపాయలతో ఐటిఐ కళాశాల భవన సముదాయానికి శంకుస్థాపన చేసిన తరువాత స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారు. ఆ తర్వాత సిరిపురం గ్రామం నుంచి మహాదేవపురం గ్రామానికి చేరుకుని వైరా రివర్ పై మహాదేవపురం వద్ద 1213.95 లక్షల రూపాయలతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం అక్కడి నుంచి రాయపట్నం గ్రామానికి చేరుకుంటారు. వైరా రివర్ కుడి కాలువపై రాయపట్నం గ్రామం వద్ద 1906 లక్షల రూపాయలతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకుస్థాపన చేస్తారు. అక్కడి నుంచి మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకుని భోజన విరామం అనంతరం అంబారుపేట గ్రామానికి చేరుకుంటారు. అంబారుపేట గ్రామంలో మధిర నుంచి ములుగుమాడు వయా నిదానపురం గ్రామం వరకు 2000 లక్షల రూపాయలతో విస్తరిస్తున్న ఆర్ అండ్ బి రోడ్డు పనులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకొని ఏరియా బ్లాక్ కమిటీ నాయకులతో సమావేశం అవుతారు.

**ఈనెల 21న మెగా జాబ్ మేళా**

మధిర నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించే లక్ష్యంగా 80 కంపెనీలతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సారధ్యంలో రెడ్డి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ వేదికగా జరగనున్న మెగా జాబ్ మేళా కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరవుతారు. 5000 మందికిపైగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు ఇప్పించడానికి ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించి నిరుద్యోగులతో ఇంట్రాక్షన్ అవుతారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదు నుంచి సుమారు 80 కంపెనీలు ఈ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించి నిరుద్యోగ అభ్యర్థులను ఎంపిక చేసుకోనున్నాయి. ఆయా కంపెనీలు ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేసిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తాయి. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొంటారు.

# లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ ప్రక్రియ

**– వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్షించిన మంత్రులు ఉత్తమ్ కుమార్, ధనసరి అనసూయ (సీతక్క)**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా చేపట్టాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఎం. ఉత్తమ్ కుమార్ రెడ్డి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ–శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) లు అన్నారు. శనివారం మంత్రులు, యాసంగి ధాన్యం కొనుగోళ్లు, తాగునీటి సరఫరాపై పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీ.ఎస్. చౌహాన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఈ సారి యాసంగిలో దేశంలోనే అత్యధికంగా రికార్డు స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో వరి ధాన్యం సాగు అయ్యిందని అన్నారు. 54.89 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేయగా, 137.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చాయని వివరించారు. ఇందులో రాష్ట్ర వ్యాప్తంగా 8329 కొనుగోలు కేంద్రాల ద్వారా 70.13 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ధాన్యం సేకరణకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ దాహార్తి సమస్య ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి కోటి రూపాయల నిధులను కేటాయించిందని, ఎక్కడైనా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడితే తక్షణమే మరమ్మతు పనులు జరిపించాలని మంత్రి తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ఇ. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 1.85 లక్షల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం, 73 వేల దొడ్డు రకం ధాన్యం, మొత్తం 2.58 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్య సేకరణ లక్ష్యంగా ఉన్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 1317 మంది రైతుల నుండి రూ. 24.66 కోట్ల విలువ గల 10628.760 మెట్రిక్ టన్నుల ధాన్య సేకరణ చేసినట్లు అదనపు కలెక్టర్ అన్నారు. ఇందులో 8,900 మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం కాగా, మిగతాది దొడ్డు రకం ధాన్యమని అన్నారు. మే నెల చివరి వారం నాటికి లక్ష్యం మేరకు పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేసేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉన్నట్లు, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచామని, ప్యాడీ క్లీనర్లు, టార్పలిన్లు, తూకం యంత్రాలు సరిపడా ఉన్నాయని అన్నారు. ప్రతి కేంద్రంలోనూ సన్న ధాన్యం నిర్ధారణకు గ్రెయిన్ క్యాలీపర్లు వినియోగిస్తున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే నాణ్యత ప్రమాణాలను పరిశీలించి కొనుగోలు చేస్తున్నామని, ధాన్యం తూకం పూర్తి కాగానే సమగ్ర వివరాలతో రైతులకు రసీదులు అందిస్తున్నామని అదనపు కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లుల వద్ద, కొనుగోలు కేంద్రాలలో ఎక్కడ కూడా ధాన్యం తూకంలో తరుగు పేరిట కోతలు అమలు చేయకుండా పక్కాగా పర్యవేక్షణ జరుపుతున్నామని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి నిర్ధారిత రైస్ మిల్లులకు వెంటవెంటనే ధాన్యం తరలించేలా సరిపడా సంఖ్యలో లారీలను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. మిల్లుల వద్ద కూడా ధాన్యం దిగుమతిలో జాప్యానికి తావులేకుండా చర్యలు తీసుకున్నామని అదనపు కలెక్టర్ వివరించారు. ధాన్యం విక్రయించిన రైతులకు నిర్ణీత గడువులోపు బిల్లుల చెల్లింపులు జరిగేలా ఎప్పటికప్పుడు టాబ్ ఎంట్రీలు చేయిస్తున్నామని తెలిపారు. వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గత అనుభవాల దృష్ట్యా సమస్యాత్మక ప్రాంతాలలో త్రాగునీటి సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ శాఖాధికారి పుల్లయ్య, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఎస్ఇ జి. శేఖర్ రెడ్డి, ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదో రోజు చేరుకున్న రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర




**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:–**
జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర శనివారం మండల పరిధిలోని గుంటుపల్లి గోపవరం నుండి భీమవరం వరకు.. ఐదవరోజు రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కొనసాగింది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తుందని వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి ఏవి కృష్ణారావు , మీడియా చైర్మన్ మల్లెల లక్ష్మణరావు, మండల నాయకులు యర్రమల పూర్ణచంద్రారెడ్డి, సామినేని హనుమంతరావు, పంబి సాంబశివరావు, శీలం వెంకటరామిరెడ్డి, వివిధ గ్రామాల అధ్యక్ష,కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 21న మధిరలో మెగా జాబ్ మేళ-సుధాకర్ రెడ్డి



**ఎర్రుపాలెం,సూర్య మెజర్ న్యూస్ :–**
ఈనెల వ 21వ తారీఖున నియోజకవర్గం పరిధిలో మధిర రెడ్డి గార్డెన్స్ లో మెగా జాబు మేళ నిర్వహిస్తున్నట్లు ఎర్రుపాలెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి శనివారం తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సారథ్యంలో 80 కంపెనీలతో జాబ్ మేళా నిర్వహిస్తారని, యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడిపోయిన ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయలైన ఘటన పెనుబల్లి మండలంలో చోటు చేసుకుంది. రాజమండ్రికి చెందిన నాగరాజు లంకపల్లిలో సిమెంట్ ఇటుకలు తయారీ పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి తన తోటి స్నేహితుడు వీరబాబు తో కలిసి బైక్ పై విఎం బంజర్లో భోజన పార్సిల్ కట్టించుకుని తిరిగి లంకపల్లి వెళుతుండగా సత్తుపల్లి రోడ్డు లోని పెట్రోల్ బంకు వద్ద బైపాస్ రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన భారీకెట్ ఢీ కొట్టి రోడ్డు పై పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఘటనా స్థలంలో ఉన్న మాణికుల నాగరాజ్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడిన నాగేశ్వరావుని తన బైక్ పై మరో వ్యక్తితో కలిసి పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నాడు. మద్యం మత్తులో ద్విచక్ర వాహనాన్ని నడపడంతో ప్రమాదం జరిగినట్లు స్థానికులు భావిస్తున్నారు. విఎం బంజర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

## రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ధర్నా లో పాల్గొన్న -వేజండ్ల సాయి.



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–**
రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాదులో ధర్నా నిర్వహించారు . ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు వేజెండ్ల సాయికుమార్ పాల్గొన్నారు. రాహుల్ గాంధీ పై.. ఛార్జ్ షీట్ వేయటాన్ని , నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో వే జండ్ల సాయికుమార్ ను పోలీసులు స్టేషన్ కు తరలించారు.

# వీకే ఓసీని సింగరేణి ఉద్యోగులతో కొనసాగించాలి



**జీఎం శాలెం రాజు కి వినతిపత్రం అందజేసిన టీబీజీకేఎస్ నేతలు**

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** వీకే ఓసీని ప్రైవేటు కాంట్రాక్టర్లకు ఇవ్వకుండా గతంలో జీకే ఓసిని సింగరేణి ఉద్యోగులతో సింగరేణి మిషనరీ తో నడిపిన విధంగానే వీకే ఓసీ ని కూడా సింగరేణి ఉద్యోగులతో కొనసాగించాలని టీబీజీకేఎస్ నాయకులు కోరారు.ఈ మేరకు శనివారం టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జిఎం శాలెం రాజు కి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో జీకే ఓసీలో పని చేసిన అన్ని డిజిగ్నేషన్ల వారందరినీ మీరు మాట ఇచ్చిన ప్రకారం వీకే ఓసి అవసర నిమిత్తం వికే ఓసి కి తీసుకురావాలని కోరటం జరిగింది. చాలా సంవత్సరాల నుండి సర్ఫేస్ జనరల్ మజ్దూర్ వేకెన్సీస్ ఫిలప్ చేయడం లేదని డిప్యూటేషన్ మీదనే వాడుకోవడం జరుగుతుందని వారందరికీ సర్ఫేస్ వేకెన్సీస్ ఎన్ని ఉన్నాయో నిర్ధారించి సీనియారిటి ప్రకారం పిలప్ చేయాలని వినతిపత్రంలో కోరడం జరిగింద న్నారు. ఈ వినతి పత్రమును జీ ఎం ద్వారా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కి పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ మెంబర్స్ కాగితపు విజయ్ కుమార్, మాదాసు ఈశ్వర్, బ్రాంచ్ సెక్రటరీ లు అశోక్, లక్ష్మీనారాయణ రమేష్, వీరయ్య, రామ్మూర్తి, బాబురావు, సర్వర్, రాజు,తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ ఫలితాలలో గురుకుల విద్యార్థుల హవా




**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)** జేఈఈ మెయిన్స్ -2025 ఫైనల్ రిజల్ట్ ఎన్.టి.ఏ విడుదల చేసిన ఫలితాల్లో మారుమూల గిరిజన ప్రాంతమైన గుండాల గురుకుల కళాశాల కు చెందిన విద్యార్థులు హవా కొనసాగింది. డి.నరసింహా-78.82%, ఎన్.దేవిప్రసాద్-72.46% , బి పాషా నాయక్ 60.69% ,జి.మనోహర్-58.53% ,బి సతీష్ కుమార్-57.74% ,ఎల్ అనిల్ 55.36%, జి.గణేష్-49% మారుమూల గిరిజన ప్రాంతమైన గుండాల గురుకులంలో చదివే ఈ ఏడుగురు విద్యార్థులు జేఈఈ మెయిన్స్ లో ఉత్తమ పర్సంటేజీలు సాధించి జేఈఈ అడ్వాన్సుడ్ కు అర్హత సాధించారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ విప్పా సత్యనారాయణ ఆధ్వర్యంలో స్కూల్ ప్రిన్సిపల్ ఇ సురేష్ ,వైస్ ప్రిన్సిపల్ ఏ. రామచంద్రరావు, జోష్ణ, కళాశాల అధ్యాపక, ఉపాధ్యాయ బృందం, బోధనేతర సిబ్బంది,విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఒకటవ వార్డులో నూతన పవర్ బోర్ ఏర్పాటు





**ఎమ్మెల్యే చోరువతో వార్డ్ ప్రజల దాహార్తి తిర్చిన మాజీ వార్డ్ కౌన్సిలర్ విజయ్ కుమార్**

**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్) -** కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక చొరవతో 1వ వార్డు బూడిదగడ్డ బస్తిలో మాజీ వార్డ్ కౌన్సిలర్ బోయిన విజయ్ కుమార్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు యాకుబ్ ఆధ్వర్యంలో కొత్త పవర్ బోర్ ఏర్పాటు చేయడం జరిగింది. నూతన బోర్ ఏర్పాటుకు కృషి చేసిన బోయిన విజయ్ కుమార్ ను, మాజీ కో-ఆప్షన్ సభ్యులు యాకుబ్ ను వార్డు ప్రజలు అభినందించారు. బోర్ ఏర్పాటు అనంతరం బోయిన విజయ్ మాట్లాడుతూ కోల్ మైన్స్ ప్రాంతంగా ఉన్న కొత్తగూడెం మున్సిపాలిటీలో కిన్నెరసాని పైప్ లీకేజీ, సింగరేణి పైప్ లీకేజీ సమస్యల వలన బస్తీ ప్రజలు మంచినీటి ఎద్దడిని ఎదుర్కోవడానికి చాలా ఇబ్బంది పడవలసి వచ్చిందని తాను కౌన్సిలర్ గా ఉన్న సమయంలో వాటర్ ట్యాంకుల ద్వారా వార్డు ప్రజల మంచినీటి అవసరాలను ఎంతో కొంతమేర తీర్చగలిగాను అని పూర్తి సమస్య పరిష్కారం చేయడం కోసం అదేవిధంగా రానున్న ఎండాకాలం దృశ్య వార్డు ప్రజల సౌకర్యార్థం కొత్త పవర్ బోర్ ఏర్పాటు పై కొత్తగూడెం ఎమ్మెల్యే దృష్టికి సమస్యలపై మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మాజీ వార్డ్ కౌన్సిలర్లు అందరం విన్నవించుకోగా సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ సందర్భంగా ఒకటో వార్డు ప్రజల తరఫున కూనంనేని సాంబశివరావు సిపిఐ జిల్లా కార్యదర్శి సబీర్ పాషాకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మ నరసయ్య, నట్టే వీరయ్య, కనుకుంట్ల రాజమొగిలి, గోనె సురేష్, పసుపునుటి రమేష్, సాయిరీ సుజాత,గోనే మణి,నట్టే ప్రశాంత్, అమృతమ్మ,హొటల్ సమ్మయ్య, యూసుఫ్, రాములు అదేవిధంగా 27 వార్డ్ మాజీ కౌన్సిలర్ వేముల ప్రసాద్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వివాహా వేడుకల్లో పాల్గొన్న మంత్రి సీతక్క తనయుడు సూర్య



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-** వివాహ వేడుకల్లో మంత్రి సీతక్క తనయుడు ధనసరి సూర్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రగొండ మండలం మద్దుకూరు గ్రామానికి చెందిన ఆకారపు తిరుపతిరావు, లక్ష్మీ దంపతుల, చిన్న కుమార్తె పావని వెడ్స్ వంశీకృష్ణ వివాహ వేడుక శనివారం రాత్రి ఎర్రగుంట లోని వియంఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క తనయుడు సూర్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితో పాటు చంద్రుగొండ, అన్నపరెడ్డిపల్లి, మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, సూర్య అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం అందించాలి







**సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న**

**క్రాంతినగర్ లో ఘనంగా పోషణపక్షం కార్యక్రమం**

**కాలినడకన వెళ్లి పాల్గొన్న సీడీపీఓ లక్ష్మి ప్రసన్న, సూపర్ వైజర్ శారదా**

**లక్ష్మిదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)-** పిల్లల శారీరక,మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని అందించాలని ఐసీడీఎస్ సిడిపిఒ అన్నారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పాల్వంచ ప్రాజెక్టు, రేగళ్ల సెక్టార్ గంగమ్మకాలనీ క్రాంతినగర్ అంగన్‌వాడి కేంద్రం టీచర్ జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్వంచ ప్రాజెక్టు ఐసిడిఎస్ సీడీపీఓ లక్ష్మిప్రసన్న, రేగళ్ల సెక్టార్ సూపర్ వైజర్ శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీడీపీఓ లక్ష్మిప్రసన్న మాట్లాడుతూ పోషణ పక్వాడా కార్యక్రమాలు ప్రతి అంగన్వాడి సెంటర్లో నిర్వహించడం జరుగుతుందని పిల్లలు వయసుకు తగిన బరువు బరువుకు తగిన ఎత్తు లేకపోవడం వలన కలిగే నష్టాల గురించి తెలిపారు. పిల్లల్లో పోషణ లోపాన్ని అధిగమించడానికి బాలామృతం ఎంతగానో ఉపయోగపడుతుందని, అలాగే గర్భిణీలు నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నం చేయాలని, పుట్టిన గంటలోపు ముర్రుపాలు పిల్లలకు తాగించాలన్నారు. నిత్యజీవితంలో మిల్లెట్స్ యొక్క ప్రాముఖ్యత గురించి తెలియచేసి మహిళలు, గర్భిణులు పోషక విలువతో కూడిన ఆకుకూరలు, చిరుధాన్యాలు,పండ్లు తీసుకోవాలన్నారు.గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించవచ్చునన్నారు. ఇంట్లో ఆరోగ్యకరమైన ఆహారం ఎంపికలను ప్రోత్సహించాలని స్థానికంగా ఇప్ప పువ్వు వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వాటిని కూడ తమ ఆహారంలో భాగంగా తీసుకోవాలని వారికి సూచించారు.అనంతరం అంగన్వాడీ సెంటర్ ద్వారా అందుతున్న సదుపాయాలు, పౌష్టికాహార సరుకులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు చేసి, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరభ్యాసం చేయించారు.

### ఎంతో విన్నా ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్న

తాను ఇక్కడికి,రాకముందు రేగళ్ల పరిధిలోని క్రాంతి నగర్ అంగన్వాడి గురించి ఎంతో విన్నానని గతంలో ఈప్రాంతం ఎలా ఉండేది ఇక్కడ అంగన్వాడి కేంద్రం ఏర్పడిన తర్వాత టీచర్ జ్యోతి ఆధ్వర్యంలో ఎంతగా అభివృద్ధి చెందిందన్న విషయాన్ని తాను పేపర్లలో చదివానని, హైదరాబాద్లో కూడా ట్రైనింగ్ సమయంలో క్రాంతినగర్ ప్రస్తావన వచ్చిందన్న ఆమె నేడు ఇదే ప్రాంతానికి సిడిపిఓగా వచ్చి ఇక్కడ ప్రజల్లో వచ్చిన మార్పుని ప్రత్యక్షంగా చూస్తున్నానని ఎంతో శ్రమకోర్చి అంగన్వాడి టీచర్ జ్యోతి వీరితో మమేకమైన తీరుని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ సెంటర్స్ టీచర్స్, ఆయాలు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం సన్నాహక మండల సమావేశం

**పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**




**సుజాతనగర్, సూర్య(మేజర్ న్యూస్)-** రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ సన్నాహక కార్యక్రమం సుజాతనగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొని మాట్లాడుతు అహింసా మార్గంలో స్వాతంత్రం తెచ్చిన మహాత్మగాంధీ, రాజ్యాంగం రాసి మనకు ఎన్నో హక్కులు కల్పించిన అంబేద్కర్ లపై బీజేపీ విషం చిమ్ముతు ఆ మహానుభావుల పేర్లను ప్రజల మనసుల నుండి తీసేయాలనే కుట్రలు పన్నుతుందన్నారు. బీజేపీ కుతంత్రాలను తిప్పికొట్టెందుకే కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ మండల కో-ఆర్డినేటర్ చింతిర్యాల రవి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు, జెబి శౌరి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి వీరాపురం రామలక్ష్మణ్ రావు, ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షుడు అజ్మీరా సురేష్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, భాగం మోహన్ రావు, మాజీ ఎంపిటిసి కసనబోయిన భద్రం, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు కరీం పాషా, మాజీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు షేక్ అబీద్, కిసాన్ సెల్ మండలాధ్యక్ష్యుడు నాగార్జున, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ వివిధ హొదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వార్డులో కొత్త పవర్ బోర్ వేయించిన మాజీ వార్డ్ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక చొరవతో 16వ వార్డు న్యూ గొల్లగూడెంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొత్త పవర్ బోర్ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మాచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రత్యేక చొరవతో ఎండాకాలం దృష్ట వార్డు ప్రజల సౌకర్యార్థం కొత్త పవర్ బోర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వార్డు ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ షరీఫ్, వార్డు ప్రజలు మూసాంగుల శేఖర్, మల్లయ్య, వెంకటయ్య, మున్సిపల్ వర్క్ఇన్స్పెక్టర్ ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో హెూంవర్క్ రైటింగ్ స్కిల్‌కు నోట్ బుక్స్ పంపిణీ



**కరకగూడెం సూర్య (మేజర్ న్యూస్ )-** మండల విద్యా వనరుల కేంద్రం(ఎంఈఓ ఆఫీస్)లో మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల 3,4,5వ తరగతుల విద్యార్థులకు వేసవి సెలవుల్లో హెూంవర్క్ కోసం జిల్లా కలెక్టర్ విద్యా పై ప్రత్యేక శ్రద్ధతో డబల్ రూల్ నోట్ బుక్స్ ఐటీసీ సంస్థ ద్వారా పంపించి ఉన్నారు. సదరు నోట్ బుక్స్ ను కరకగూడెం ఎంఈఓ చేతుల మీదుగా శనివారం పాఠశాలలకు పంపిణీ చేసారు. మండల విద్యాశాఖ అధికారి జి మంజుల మాట్లాడుతూ మండలంలోని 25 ప్రాథమిక పాఠశాలలకు 3, 4, 5వ తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సదరు నోట్ బుక్స్ ను విద్యార్థులకు అందించి వేసవి సెలవుల్లో విద్యార్థులకు రైటింగ్ స్కిల్ డెవలప్మెంట్ అయ్యే విధంగా ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో పోషణ పక్వాడ కార్యక్రమాలు





**ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్) -** మండల పరిధిలోని పెద్ద వెంకటాపురం, మర్కోడు అంగన్వాడి సెంటర్లో పోషకాహారం అక్షరాస్యత సంబరాలను సూపర్వైజర్ విజయ, సౌభాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గర్భిణి, బాలింతలు, చిన్నారులకు క్రమం తప్పకుండా పోషకాహారాన్ని అందించాలని తెలిపారు. ఆరు నెలలు నిండిన చిన్నారులకు పెట్టవలసిన ఆహారం గురించి తెలియజేశారు. పిల్లల్లో పోషకాహార లోపంపై టీచర్లకు అవగాహన కల్పించారు. గ్రామంలో ఏ ఒక్కరిలోనూ పోషకాహారం లోపం ఉండకూడదని తెలిపారు. తదనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు నిర్వహించారు. ప్రభుత్వ వైద్యులు రేవంత్ పిల్లలకు హెల్త్ చెకప్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుగుణ, రత్తమ్మ, కృష్ణకుమారి, దేవకుమారి, అంగన్వాడి టీచర్లు జయశ్రీ, విజయ, సుభద్ర, జయచిత్ర పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబూలాల్, ఉపాధ్యాయులు చందరావు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలుదాం



### కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలుపుదాం

### బిఆర్ఎస్ నేత లకావత్ గిరిబాబు పిలుపు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-** ఈ నెల 27న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలం కేంద్రంలో విలేకరుల సమావేశంలో గిరిబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రిగా కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా చేరాయని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రభుత్వ రాయితీలు అందక ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారనీ అన్నారు.రైతు రుణ మాఫీ,రైతు భరోసా పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని,బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే నేడు ప్రజలకు దర్శనమిస్తున్నాయన్నారు.రాష్ట్రంలో ఎక్కడ చూసినా వరి పంటలు ఎండిపోతున్నాయని,కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని, అతి తక్కువ సమయం లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. భవిష్యత్తులో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని గెలిపించి అధికారంలోకి తీసుకురావడం ఖాయమన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలుపుతూ బిఆర్ఎస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు వరంగల్ పట్టణం వేదికగా బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను నిర్వహిస్తోందని, ఈ రజతోత్సవ వేడుకల్లో వైరా నియోజకవర్గ నుంచి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని లకావత్ గిరిబాబు ఆహ్వానం పలికారు.

## వక్ఫ్ బోర్డు సవరణలు రద్దు చేయాలి

### వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ ముస్లింల హక్కు

### మతపరమైన ఆస్తులపై కేంద్ర ప్రభుత్వ జోక్యం తగదు

### వక్ఫ్ ఆస్తులు ముస్లింల వారసత్వ సంపద

### వక్ఫ్ ఆస్తుల పవిత్రతను కాపాడాలని కరకగూడెంలో ముస్లింల శాంతియుత నిరసన..భారీ ర్యాలీ

**కరకగూడెం, సూర్య (మేజర్‌న్యూస్)-** వక్ఫ్ బోర్డులోని ప్రతిపాదిత సవరణలపై ముస్లిం సమాజం నుంచి రోజు రోజుకు ఆందోళన కార్యక్రమాలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో వక్ఫ్ బోర్డులో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపాదించిన కొన్ని సవరణలను వ్యతిరేకిస్తూ శనివారం కరకగూడెం జామా మస్జీద్ నుండి కరకగూడెం తహసీల్దార్ కార్యాలయం వరకు మండల ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో వక్ఫ్ ఆస్తుల పవిత్రతను కాపాడాలని శాంతియుత నిరసన తెలుపుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజానికి చెందిన పవిత్రమైన ధార్మిక, సామాజిక సంపదని వీటిని పరిరక్షించడం వాటి అసలు లక్ష్యాలకు అనుగుణంగా వినియోగించడం వక్ఫ్ బోర్డు ప్రధాన బాధ్యతని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపాదించబడిన కొన్ని సవరణలు వక్ఫ్ బోర్డు స్వయంప్రతిపత్తిని తగ్గించడమే కాకుండా వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో ప్రభుత్వ




జోక్యానికి అవకాశం కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేసారు. అలాగే ముస్లిం సమాజం వక్ఫ్ ఆస్తుల పవిత్రతను వాటి చారిత్రక ప్రాముఖ్యతను ఎంతో గౌరవిస్తుందని ఈ ఆస్తులు తరతరాలుగా మా మతపరమైన సామాజిక అవసరాలను తీర్చడానికి ఉపయోగపడుతున్నాయని వివరించారు. వీటి నిర్వహణలో ఎటువంటి మార్పులు చేసినా అది ముస్లిం సమాజం మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని కావున వక్ఫ్ బిల్లును వెంటనే రద్దు చేయాలనీ లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అలాగే కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. సీపీఎం మండల కమిటీ కన్వీనర్ కొమరం కాంతారావు ముస్లింల ర్యాలీకి మద్దతు తెలిపారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ వట్టం కాంతయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్. షేక్ సోందు పాషా,సయ్యద్ సజ్జాద్ హుస్సేన్,పఠాన్ యాకుబ్ ఖాన్,అక్బర్ ఖాన్, రఫీ, ఖలీల్, ఆరిఫ్, షేక్ యాకుబ్, గయాస్, సయ్యద్ అన్వర్, షేక్ అజ్జు, ఇలియాజ్, రియాజ్, ఎండీ ఖయ్యుమ్, పలు మస్జీద్‌ల మౌలిసాబ్ లు, మహిళలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ముస్లిం మైనారిటీ నాయకులు రహీం మృతి పట్ల సంతాపం తెలిపిన కొత్వాల

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** పాత పాల్వంచకు చెందిన ముస్లిం మైనారిటీ నాయకులు నవభారత్ కర్మాగారం మాజీ యూనియన్ నాయకులు షేక్ రహీం గుండెపోటుతో మరణించారు. శనివారం పాత పాల్వంచ లోని ఆయన స్వగృహంలో భౌతిక కాయానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు సంతాపం ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన కుమారులు షేక్ షామీన్ పాషా, షేక్ షకీల్ పాషా , లను కొత్వాల పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ ఖాజా మియా,



షేక్ జానీ మియా, షేక్ రెహమాన్, షేక్ కరీం,షేక్ కరీం(కిరాణా),షేక్ ఇమామ్, సయ్యద్ యాకూబ్, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలే నేటి ఆధునిక దేవాలయాలు – బండారి

**కొత్తగూడెం మున్సిపాలిటీ,సూర్య(మేజర్ న్యూస్) -** మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డులో కూలీలైన్ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థుల ఫేర్వెల్ (వీడ్కోలు) కార్యక్రమంలో పాల్గొన్న తాజా మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మునగ సుజాత, హెచ్ఎమ్ గణేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బండారి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు మీ జ్ఞాపకాలను మీ జీవితాంతం వరకు కొనసాగిస్తారని భావిస్తున్నానన్నారు. వీడ్కోలు చెప్పడం అంటే సంతోషము బాధల మిశ్రమ సందర్భం అని చెప్పుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్‌తో సత్కరించారు. నాలుగోవ, 5వ తరగతి విద్యార్థులకు బహుమతులు



అందించారు. పాఠశాలలో ఆటపాట నృత్యాలతో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గణేష్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సాయి చందు, సుభాషిని, విజయలక్ష్మి పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చలో వరంగల్ సభకు ఉప్పెనల కార్యకర్తలు తరలిరావాలి





బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్

**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** ఈ నెల 27న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ పిలుపునిచ్చారు.దీనిలో భాగంగా శనివారం సాయంత్రం మాజీ ఎంపీపీ బాధావత్ శాంతి స్వగృహంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.వరంగల్ సభ తో కాంగ్రెస్ ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా ప్రతి కార్యకర్త సభకు హాజరు కావాలన్నారు.కెసిఆర్ హేయంలో తెలంగాణ పురోగమన పాలన జరిగితే కాంగ్రెస్ పాలనలో తిరోగమన పాలన నడుస్తుందన్నారు. ప్రతి కార్యకర్త కెసిఆర్ నాయకత్వాన్ని బలపరచాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన ఒక స్వర్ణ యుగమని, కేసీఆర్ ప్రజల మనిషి అని పేర్కొన్నారు. చుంచుపల్లి మండలం నుండి భారీ ఎత్తున పార్టీ కార్యకర్తలు చలో వరంగల్ సభకు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, చుంచుపల్లి మండల కార్యదర్శి బొమ్మిడి శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షుడు పెయింటర్ రాజేష్, మాజీ ఉప సర్పంచ్ దుర్గేష్, మండల యూత్ అధ్యక్షులు కన్ని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నవతన్, జయరాం, బొమ్మిడి రమాకాంత్, ఓం ప్రకాష్, సదా మోహన్, రవి, పోకల నగేష్, దీపక్, అరవింద్, గద్దం వెంకటేశ్వర్లు, బంధుగుల శ్రీధర్, పిల్లి కుమార్, రాజేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమంత సి.హెచ్.పి లో డిఎఫ్‌డిఎస్ సిస్టం అమలు చేయాలి

ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-** సింగరేణి సత్తుపల్లి జే.వి.ఆర్ సి.హెచ్.పి ఐఎన్‌టియుసి ఫిట్ సెక్రటరీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో డి.జి.ఎం సోమశేఖర్ ను ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ శనివారం కలిసి సి.హెచ్.పి ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. జే.వి.ఆర్ సి.హెచ్.పి సింగరేణిలో సమిష్టి కృషితో అత్యధికంగా బొగ్గు రవాణా చేస్తున్న ఉద్యోగులకు , అధికారులకు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. సింగరేణి సంస్థ దేశంలో బొగ్గు పారిశ్రామిక రంగంలో అధునాతన టెక్నాలజీని ఉపయోగిస్తూ బొగ్గు ఉత్పత్తి, రవాణా చేస్తుందని తెలియజేశారు. సింగరేణిలో అధునాతన టెక్నాలజీ డి.ఎఫ్.డి.ఎస్.ఎస్ (డ్రై ఫాగ్ డస్ట్ సపరేషన్ సిస్టం ) డస్ట్ నియంత్రించుటకు త్వరగా అమలు చేసి కార్మికుల ఆరోగ్యం , సంక్షేమానికి కృషి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ , బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ నాగ ప్రకాష్ , బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీలు రిషీశ్వరరావు, సీతారామరాజు, బాలాజీ (ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి) , కోటేశ్వరరావు (ఇంచార్జ్ ఫిట్ సెక్రటరీ, జే.వి.ఆర్ ఓసి ), నాయకులు రామకృష్ణ , రమేష్ , వెంకన్న, నాగేందర్ రావు, వెంకటేశ్వర్లు, నవీన్, రత్నాకర్, మురళి, రమేష్ , నగేష్ , మోహన్ ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# సింగరేణి సి యం ఓ డాక్టర్ కిరణ్ కుమార్‌కు అభినందనలు తెలిపిన సింగరేణి విద్యాశాఖ

హెల్త్ క్యాలెండరు కార్యక్రమంలో పాల్గొనడం హర్షనీయం

జి. శ్రీనివాస్, కే సునీల్ కుమార్



**కొత్తగూడెం సింగరేణి సూర్య, ( మేజర్ న్యూస్)-** ప్రభుత్వ రంగ సంస్థలైన సింగరేణి ఆధ్వర్యంలో వైద్యశాలలకు చీఫ్ మెడికల్ ఆఫీసర్గా నియమితులైన డాక్టర్ కిరణ్ కుమార్ కు అభినందనలు తెలిపిన సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ అధికారులు. శనివారం సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ గుండా శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ కే సునీల్ కుమార్ సింగరేణి ప్రధాని ఆసుపత్రికి వెళ్లి సీఎం కిరణ్ కుమార్ ఫోన్ బుక్ అందించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎడ్యుకేషన్ సెక్రెటరీ గుండా శ్రీనివాస్ మాట్లాడుతూహెల్త్ క్యాలెండర్ కార్యక్రమంలో సింగరేణి పాఠశాలలు, కళాశాలలను కవర్ చేసినందుకు సీఎంఓకు కృతజ్ఞతలు తెలిపారు. సిఎంఓగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే డాక్టర్ కిరణ్ కుమార్ పాఠశాల, కళాశాల విద్యార్థుల పట్ల ప్రేమను చూపారని ఇది అతని విశాల హృదయాన్ని సూచిస్తుందని విద్యా కార్యదర్శి అన్నారు. వైద్య సదుపాయాలు పొందడంలో పాఠశాలలు కళాశాలల కాంట్రాక్ట్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల గురించి కార్యదర్శి సిఎంఓకు వివరించారు. సీఎంఓ విద్యా సంఘానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారని అందుకు డాక్టర్ కిరణ్ కుమార్ కు విద్య పట్ల విద్యార్థుల పట్ల ఉన్న మక్కువను చూపించడం పట్ల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.

# విద్యార్థులు సైన్స్ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి





ఘనంగాఆర్యభట్ట ఉపగ్రహ విజయోత్సవ వేడుకలు.

సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ జాయింట్ సెక్రెటరీ సునీల్ కుమార్

**కొత్తగూడెం సింగరేణి సూర్య, ( మేజర్ న్యూస్)-** ఆర్యభట్ట కృత్రిమ ఉపగ్రహం ప్రవేశపెట్టి నేటితో సరిగ్గా 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కొత్తగూడెంలోని సింగరేణి పాఠశాలలో ఆర్యభట్ట విజయోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ జాయింట్ సెక్రెటరీ కే. సునీల్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ విజ్ఞానాన్ని పెంచుకోవాలిందిగా సూచించారు. అదేవిధంగా సైన్స్ ఉపాధ్యాయులు ఆర్యభట్ట ఉపగ్రహం గురించి మరిన్ని విషయాలు తెలియజేశారు. ఈ సందర్భాన్ని పునస్కరించుకొని నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జాయింట్ సెక్రెటరీ కే.సునీల్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేసారు.ఈకార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి హెడ్మాస్టర్ డి.ఫూల్‌సింగ్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# దార నగేష్ ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణి




**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్)-** కొత్తగూడెం పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దార నగేష్ఆ ధ్వర్యంలో ఒక గుప్త దాత పెళ్లిరోజు సందర్భంగా శనివారం బీద కుటుంబానికి ఒక నెల నిత్య అవసర సరుకులు టిక్కి బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులు పట్టణ ప్రధాన కార్యదర్శి కొదుమూరి సురేష్, పట్టణ ఆర్గనైసింగ్ సెక్రటరీ గునిపాటి సుధాకర్, కోషాధికారి నరేంద్రుల రిషి కుమార్, చుంచుపల్లి మండల మహాసభ అధ్యక్షులు వారణాసి సురేష్ గారు, వల్లల రమణ (దివ్య ట్రెండ్స్) పట్టణ కన్వీనర్, కొయ్యాడ నగేష్, పసుమర్తి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రవీణ్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన కార్మిక సంఘాల నాయకులు



**కొత్తగూడెం సింగరేణి సూర్య, ( మేజర్ న్యూస్) -** సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ కార్పొరేట్ ఆఫీస్ లో ఒప్పందం క్లర్క్ గా పని చేస్తున్న ప్రవీణ్ దంపతులకు కార్మిక సంఘాల నాయకులు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం జరిగిన కార్యక్రమంలో ఆ దంపతులిరువు నిండు నూరేళ్ల జీవించే విధంగా భగవంతుడు ఆశీస్సులు అందించాలని నాయకులు కోరారు. అలాగే జీవితాంతం సుఖ సంతోషాలతో జీవించాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమము లో టి.బి.జి.కే.ఎస్ కేంద్ర సంయుక్త కార్యదర్శి వాసికర్ల కిరణ్ కుమార్,ఐ.ఎన్.టి.యు.సి పిట్ కార్యదర్శి పి.సత్యనారాయణ, ఎ.ఐ.టి.యు.సి పిట్ కార్యదర్శి జీ.డి రమేష్,సూపర్వైజర్ నజీముద్దీన్,పిల్లి సత్యనారాయణ,ఈ.వి రావు, రబ్బానీ పాషా,సోమశేఖర్, రెహమాన్, భాస్కర్, కాజామియా,ఆశాలు,గురుమూర్తి, స్నేహితులు,శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో వ్యక్తులకు జరిమానా




**కొత్తగూడెం సూర్య, (మేజర్ న్యూస్) -** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పలువురు వ్యక్తులకు జరిమాన విధిస్తూ కొత్తగూడెం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెందు రాజమల్లు శనివారం తీర్పు చెప్పారు. కేసులు వివరాలు ఇలా.... పాల్వంచ టౌన్ ఎస్ఐ, డి. రాఘవయ్య వాహనాలు తనిఖీ చేయుచుండగా ఒక్కరు అతిగా మద్యం తాగి తమ తమ వాహనం నడుపు చుండగా అతనిని ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా అతిగా మద్యం త్రాగినట్లు రికార్డు కాగా అతనిని కోర్టులో ప్రవేశపెట్టగా అట్టి కేసులో నేరం అంగీకరించి జరిమానా చెల్లించాడు. కొత్తగూడెం త్రీటౌన్ ఎస్ఐ పురుషోత్తం వాహన తనిఖీ చేయుచుండగా ముగ్గురు వ్యక్తులు అతిగా మద్యం తాగి వాహనాలు నడుచుండగా బ్రీతి ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్లుగా రుజువుగా కొత్తగూడెం కోర్టులో ప్రవేశపెట్టగా వారు నేరం అంగీకరించగా ముగ్గురు జరిమానా చెల్లించారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ ఎస్.కె మధార్ వాహన తనిఖీ చేయుచుండగా మద్యం త్రాగే ఒక్కరు వాహనములు నడుపుచుండగా అతనిని పరీక్షించగా మద్యం తాగినట్లు రుజువు కాగా అతనని కోర్ట్ లో ప్రవేశపెట్టగా నేరం అంగీకరించినతను జరిమానా చెల్లించారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్సై.జి.విజయ తనిఖీ చేయుచుండగా ముగ్గురు మంది వ్యక్తులు వాహనాల రాకపోకలకు అంతరయం కలిగిస్తుండున కోర్టులో ప్రవేశపెట్టగా నేరం అంగీకరించగా ముగ్గురికి జరిమానా విధించారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడిపోయిన ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన పెనుబల్లి మండలంలో చోటు చేసుకుంది. రాజమండ్రికి చెందిన నాగరాజు లంకపల్లిలో సిమెంట్ ఇటుకలు తయారీ పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి తన తోటి స్నేహితుడు వీరబాబు తో కలిసి బైక్ పై వీఎం బంజర్లో భోజన పార్సిల్ కట్టించుకుని తిరిగి లంకపల్లి వెళుతుండగా సత్తుపల్లి రోడ్డు లోని పెట్రోల్ బంకు వద్ద బైపాస్ రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన భారీకెట్ ఢీ కొట్టి రోడ్డు పై పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఘటనా స్థలంలో ఉన్న మాణికుల నాగరాజ్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడిన నాగేశ్వరావుని తన బైక్ పై మరో వ్యక్తితో కలిసి పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నాడు. మద్యం మత్తులో ద్విచక్ర వాహనాన్ని నడపడంతో ప్రమాదం జరిగినట్లు స్థానికులు భావిస్తున్నారు. వీఎం బంజర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.